VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd. No. H. 301

విశాలాంధ్ర

"విశాలాంధ్ర" చందా వివరాలు

దినపత్రిక 12 పైసలు, ఆదివారం వంచిక 15 పైసలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	రు. 53-00
6 నెలలకు	22-00	29-00
3 నెలలకు	11-25	14-50
నెలకు	3-75	5-00

వంపుటి 19 వంచిక 221] విజయవాడ 1—11—1969 శనివారం [6 పేజీలు 12 పై.

1970 లో అమెరికాలో ఆర్థిక పరిస్థితి

వాషింగ్టన్, అక్టోబరు 31

అమెరికాలో ఆర్థిక మాంద్యం, కార్మిక వివాదాలు, నిరుద్యోగ సమస్య 1970 వ సంవత్సరంలో శీఘ్ర రూపాలు తీసుకుంటాయి. నిక్సన్ యొక్క ఆర్థిక సలహాదారులు హెచ్చరించారు.

అచ్యుతమీనన్ నాయకత్వాన కేరళలో కొత్త ప్రభుత్వం

రాష్ట్ర గవర్నర్‌ను కలుసుకున్న నాలుగు ఐక్య సంఘటన పార్టీల స్పష్టీకరణ

తిరువనంతపురం, అక్టోబరు 31

కేరళలో కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ అచ్యుత మీనన్ నాయకత్వాన ప్రత్యామ్నాయ మంత్రివర్గాన్ని యేర్పాటు చేయనున్నామని నాలుగు మార్క్సిస్టేతర పార్టీల నాయకులు నేటి ఉదయం గవర్నరును కలుసుకొని స్పష్టీకరించారు.

శ్రీ సి. అచ్యుతమీనన్ ఢిల్లీనుంచి నేటి సాయంత్రానికి యిక్కడకు వస్తున్నారు.

మంత్రివర్గం రేపు ప్రమాణ స్వీకారం చేయవచ్చునని యిక్కడ భావిస్తున్నారు.

కేరళలో ప్రత్యామ్నాయ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మార్క్సిస్టేతర పార్టీల నాయకులు సర్వప్రయత్నాలు చేస్తున్నారని కేరళ గవర్నరు శ్రీ వి. విశ్వనాథన్ తెలిపారు.

నేటి ఉదయం శ్రీయుతులు యం. యన్. గోవిందన్‌నాయర్ (కమ్యూనిస్టు), పి. అర్. కురుప్ (ఐ. యస్. పి.) సి. హెచ్. మహమ్మద్ కోయా (ముస్లిం లీగ్) చేరి గవర్నరును కలుసుకున్నారు.

"నేటి సాయంత్రానికి మాత్రమే నిర్దిష్టంగా ఈ విషయాన్ని అయినా చెప్పగలమని మేం నాలుగు పార్టీల నాయకులు పత్రికా విలేకరులతో అన్నారు

శ్రీ అచ్యుతమీనన్ రాక కొరకు ఈ నాలుగు పార్టీల నాయకులు చేసి చూస్తున్నట్టుగా కనిపిస్తున్నది. ఏమి సాధించగలుగుతామో చూడవలసుంది అని గవర్నరు శ్రీ విశ్వనాథన్ పత్రికల వారితో అన్నారు.

నేటి సాయంత్రానికల్లా నిర్దిష్టమైన అభిప్రాయాలు తెలుపుతామని ఆత్మవిశ్వాసంతో ఆ నాలుగు పార్టీలు ఉన్నాయని అయన తెలిపారు.

ఆ నాయకులు తిరిగి మిమ్మల్ని కలుసుకుంటారా అని ప్రశ్నించగా. వారు నిర్ణయానికి వస్తే తనకు తెలియజేస్తారని అయన చెప్పారు.

ఎత్తుళ్ళాన్ని ఏర్పాటుచేయడానికి వారికి మెజారిటీ ఉన్నదని మీరు విశ్వసిస్తున్నారా అని ప్రశ్నించగా అలాంటి ప్రశ్నలకు తాను సమాధానమివ్వజాలనని శ్రీ విశ్వనాథన్ అన్నాడు.

శ్రీ గోవిందన్‌నాయర్ ప్రకటన

కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీసి అచ్యుత మీనన్ రాకకొరకు తాను ఎదురుచూస్తున్నామని శ్రీ యం. యన్ గోవిందన్‌నాయర్ చెప్పాడు.

గవర్నరుకు మీరు ఏమి తెలియజేశారు? అని ప్రశ్నించగా ప్రత్యామ్నాయ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే అవకాశాన్ని గురించి చర్చించామని శ్రీ గోవిందన్ నాయర్ (అర్.ఎస్.పి) అన్నాడు.

మీకు మెజారిటీ వున్నదని గవర్నరు నిశ్చయిస్తున్నారా అని ప్రశ్నించగా అందుకు సంబంధించిన అభిప్రాయాన్ని వ్యక్తీకరించవలసింది గవర్నరు అని ముస్లిం లీగు నాయకులు శ్రీ సి. హెచ్. మహ్మద్ కోయా తెలిపారు.

ప్రత్యామ్నాయ మంత్రివర్గాన్ని యేర్పాటు చేయబోతున్నామని తాము గవర్నరుకు తెలిపినట్లు మీరు రాసుకోవచ్చునని శ్రీ గోవిందన్ నాయర్ తోక్యం చేసుకొని పత్రికా విలేకరులతో అన్నారు.

మంత్రివర్గం నిర్మాణం, రూపం ఎలా ఉంటుందని ప్రశ్నించగా నాలుగు పార్టీల సంయుక్త పార్లమెంటరీ పార్టీ సమావేశమై నిర్ణయిస్తుందని సమాధానమిచ్చారు.

మీ సంఖ్యబలమెంత మంత్రులు ఎంతమంది ఉంటుందా అని అడుగగా త్వరలో తెలియగలదని తెలిపారు.

ప్రమాణ స్వీకారంచేసే తేదీ నిర్ణయం గురించి అని ప్రశ్నించగా ఎలాంటి నిర్ణయం లేదని చెప్పాడు.

శ్రీ తంగల్ ప్రకటన

కమ్యూనిస్టు నాయకులు శ్రీ సి అచ్యుత మీనన్ నాయకత్వాన కేరళలో మరొక మంత్రివర్గం యేర్పడుతుందని ముస్లిం లీగు నాయకులు శ్రీ బి. మహ్మద్ అహ్మద్ కోయా, బఫారి తంగల్ నేటి ఉదయం పత్రికా విలేకరులకు తెలియజేశారు.

నేటి ఉదయం గవర్నరును అయన కలుసుకొని చర్చలు జరిపారు.

రేపు మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేస్తుందని చెప్పాడు.

శ్రీ అచ్యుతమీనన్ నాయకత్వాన మరొక మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయనున్నామని గవర్నరుకు తెలిపామని అయన అన్నారు.

కాంగ్రెసు తోడ్పాటుపై గవర్నరు ఆధారపడలేదని తెలిపారు.

శ్రీ అచ్యుతమీనన్ 1957—59 కాలంలో కమ్యూనిస్టు మంత్రివర్గంలో ఆర్థిక, హోం మంత్రిగా పనిచేశారు.

నూతన మంత్రివర్గంలో కమ్యూనిస్టుపార్టీ ముస్లిం లీగ్, ఐ. ఎస్. పి. సభ్యులు వుంటారని. నాల్గవ పార్టీయైన ఆర్. ఎస్. పి. మంత్రివర్గంలో చేరకుండా మద్దతు నిస్తుందని భావించబడుతున్నది.

కాంగ్రెసుపార్టీ, కేరళ కాంగ్రెసుపార్టీలు మార్క్సిస్టేతర ప్రభుత్వానికి తమ మద్దతును ఇవ్వకూడదని ప్రకటించాయి అయితే కాంగ్రెస్ మద్దతును తీసుకొనేందుకు కమ్యూనిస్టుపార్టీ, ఆర్. ఎస్. పి. ఇష్టపడలేదు.

కాంగ్రెసుపార్టీని మినహాయిస్తే కేరళ కాంగ్రెస్, కర్నాటక ఏకీకర సమితిని కలుపుకొనితే నాలుగుపార్టీల బలంస్వీకరణలో సహా 81 అవుతుంది. కేరళ కాంగ్రెసుకు 5. సమితి 2 స్థానాలున్నవి. మొత్తం శాసనసభ స్థానాలు 133.

కాంగ్రెస్ తోడ్పాటులేకుండా తమకు తగినంతమెజారిటీ వస్తుందని ఈ నాలుగు పార్టీల వర్గాలు చెప్పాయి.

నూతన మంత్రివర్గం

ముగ్గురు నుండి ఐదుగురు వరకు సభ్యులుగల నూతన మంత్రివర్గం రేపులేదా ఎల్లుండి ప్రమాణస్వీకారం చేస్తుందని ఆలాగుగు పార్టీల సమిహిత వర్గాలద్వారా తెలియవచ్చింది.

కమ్యూనిస్టుపార్టీ వైఖరిపై

రాజేశ్వరరావు స్పష్టీకరణ

విజయవాడ, అక్టోబరు 31

కేరళలో కాంగ్రెసు పార్టీ ప్రత్యక్ష లేదా పరోక్ష తోడ్పాటు లేకుండా స్పష్టమైన మెజారిటీ కల్గివున్న ఏ మంత్రివర్గంలో నయినాకమ్యూనిస్టుపార్టీ పాల్గొంటుందని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ స్పష్టీకరించారు.

నేడు వార్తా పత్రికలలో వచ్చిన వార్తల దృష్ట్యా కేరళలో మంత్రివర్గం ఏర్పాటుపై కమ్యూనిస్టుపార్టీ వైఖరిని స్పష్టీకరిస్తూ ఆయన విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పైవిధంగా తెలిపారు.

బంజరు పోరాటం

విజయవాడలో 500 మంది అరెస్టు

70 మంది మహిళలతో సహా

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, అక్టోబరు 31

విజయవాడ తాలూకా కార్యాలయం ముందు నేడు జరిగిన సత్యాగ్రహంలో 70మంది మహిళలతోసహా 500మంది విద్యార్థులు, యువజనులు, కార్మికులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని అరెస్టయ్యారు.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ యువజన ఫెడరేషన్, పట్టణ యువజన ఫెడరేషన్లు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బంజరు పోరాటాన్ని బలపరుస్తూ ఈ సత్యాగ్రహం జరిపాయి.

పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన ఈనెల 27 నుండి విజయవాడలో తాలూకా కార్యాలయం ముందు సత్యాగ్రహం జరిపి 27 న 100. 28 న 200, 29 న 125. నేడు 500 మంది అరెస్టయ్యారు నేటితో ఈ సత్యాగ్రహం తాత్కాలికంగా విరమించబడుతున్నది.

విజయవాడలో విన్నవిధంగా ఏరోజు అరెస్టయిన సత్యాగ్రహులను ఆ రోజు సాయంత్రం పోలీసులు విడుదల చేసివేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బంజరు పోరాటాన్ని బలపరుస్తూ పేదలకు పట్టాలు పంచాలని కోరుతూ శ్రీయుతులు డి. వి. వి.

మిగతా 2 వ. పేజీలో

సిండికేట్ తుది మంతనాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 31

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప వివరిస్తూ తన సిండికేట్ మిత్రులతో మంతనాలు సాగించారు.

శ్రీయుతులు కె. కామరాజ్, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్తా కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నాయకులు కె. సి. అబ్రహాం మంతనాల్లో పాల్గొన్నారు. చర్చలు గంటసేపు జరిగాయి.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కూడా తన అనుయాయులతో నేడు చర్చలు జరిపారు.

ఐ. యస్. పి. మంత్రులు

శ్రీధరన్ ప్రకటన

తిరువనంతపురం, అక్టోబరు 31

రేపు ప్రమాణ స్వీకారంచేసే మార్క్సిస్టేతర మంత్రివర్గంలో తమ మంత్రులుగా యస్. కె. కేశవన్, ఎ. కోరన్ వుండాలని నిర్ణయించామని రాష్ట్ర ఐ. యస్. పి. అధ్యక్షులు శ్రీ శ్రీధరన్ నేడిక్కడ చెప్పారు. పైవారిద్దరూ శాసనసభ్యులు.

ముస్లిమ్‌లీగ్ మంత్రులు

మూడవ మంత్రివర్గంలో మహమ్మద్ కోయా, అబుబకర్ కుట్టి మంత్రులుగా వుంటారు.

కేరళలో కొత్త మంత్రివర్గం వస్తే భూ బిల్లు అమలుకు ఆందోళన

శ్రీ సుందరయ్య ప్రకటన

కలకత్తా, అక్టోబరు 31

కేరళలో తమ మంత్రివర్గం అధికారంలోకి వస్తే భూ సంస్కరణ బిల్లు. ఇతర అభ్యుదయకర చట్టాల అమలుకు తమ పార్టీ పత్రికి తెస్తుందని మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో అన్నారు.

మార్క్సిస్టుపార్టీ ప్రతిపక్షపాత్ర

శ్రీ నంబూద్రిపాద్ చెప్పడి

పాల్ఘాట్, అక్టోబరు 31

కేరళలో నాలుగు మార్క్సిస్టేతర పార్టీలు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తే రాష్ట్రశాసనసభలోమార్క్సిస్టుపార్టీ ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందని గతరాత్రి యిక్కడ ఒక బహిరంగసభలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఇ.ఎం. యస్. నంబూద్రిపాద్ తెలిపాడు.

మార్క్సిస్టు పార్టీని వ్యతిరేకించిన వారు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని యేర్పరచి పరిపాలన సాగిస్తే తనకు అభ్యంతరంలేదని చెప్పాడు.

నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయకపోతే మధ్యంతర ఎన్నికలను మార్క్సిస్టులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

కాంగ్రెసు తోడ్పాటు తీసుకున్నందుకు కమ్యూనిస్టుపార్టీ, ఇతరపార్టీలు విచారాన్ని బహిరంగంగావ్యక్తంచేస్తే ఐక్యసంఘటనను పునర్నిర్మించడం సాధ్యమవుతుందని శ్రీ నంబూద్రిపాద్ చెప్పాడు.

ఐక్య సంఘటన భాగస్వాములతో అభిప్రాయ భేదాలను పరిష్కరించుకొని దానిని పునరుజ్జీవింప జేయాలని తమ పార్టీ వాంఛిస్తున్నదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో విషమించిన పరిస్థితి

శ్రీ సంజీవరెడ్డి విచారం

హైదరాబాద్, అక్టోబరు 31

గత రెండుమాసాల్లో కాంగ్రెసు పార్టీలో పరిస్థితి శీఘ్రంగా విషమించిందని శ్రీ నీలం సంజీవరెడ్డి ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు. కాంగ్రెసు రెండుగా విడిపోయితే దేశానికే దురదృష్టకరం అని అన్నాడు.

కేంద్రంలో వున్న పార్టీలు దేశంలోనూ పార్టీలోనూ కలిగే పరిణామాల గురించి ఆలోచిస్తానని చదివిస్తున్నానని అన్నాడు.

1967 అక్టోబరు 26 న తాను కాంగ్రెసులో తిరిగి చేరానని అన్నాడు.

తాను కాంగ్రెసులో యుద్ధంచేసుకొంటున్న రెండు పక్షాల మధ్య మధ్యవర్తిత్వం నెరపబోవడంలేదనీ ఎందుచేతనంటే అది సక్రమంగా వుండదని అన్నాడు.

రాష్ట్రపతి ఎన్నికల సుడిగాలిలో తనకు వేడెక్కిందని అన్నాడు.

ముఖ్యమంత్రితో నాల్గవ తరగతి ఉద్యోగుల చర్చలు

హైదరాబాద్, అక్టోబరు 30

తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధివర్గం శ్రీ పి. పరమయ్య నాయకత్వాన నిన్న యిక్కడ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి కలుసుకొని 36 డిమాండ్ల పత్రాన్ని సమర్పించింది.

జీతాలతోపాటు జి. పి. యస్‌ను రాష్ట్రమంతటా తక్షణమే చార్జీగా చెల్లించాలని, తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగులందరి నిరవధికసమ్మెను విరమింపజేయాలని, పేరన్సేళ్ళను క్రమబద్ధీకరించాలని, సమర్థవంతమైన కార్యవర్గాన్ని, కేటాయించిన పనిచిట్టీ ఎత్తివేసి రాష్ట్రస్థాయిలో గ్రేడ్ అయ్యాలని డిమాండ్లలో ఉన్నాయి.

అప్పులను తీర్చుకొనడానికి ఉద్యోగులకు 6 మాసాల వేతనాన్ని అడ్వాన్సుగా యివ్వాలని కూడా కోరారు.

1970 జూన్ నుండి

పోచంపాడు ప్రాజెక్టు క్రింద 40 వేల ఎకరాలకు నీరు

న్యూఢిల్లీలో శ్రీ నీలం సిద్ధారెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 31

ప్రస్తుతం నిర్మాణంలో వున్న పోచంపాడు ప్రాజెక్టు క్రింద, వచ్చే వ్యవసాయక రుతువుకుండి (1970 జూన్) 40,000 ఎకరాలకు నీరు అందుతుందని, అప్పటికుండి పంట చేతికి వస్తుందని ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ మంత్రి శ్రీ నీలంసిద్ధారెడ్డి నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ముమ్మర కార్యక్రమం క్రింద యీనీరు అందచేయబడుతున్నదని అన్నారు.

శ్రీసిద్ధారెడ్డి కేంద్ర ఇరిగేషన్ మంత్రితో నేను చర్చలు జరిపి యీ ప్రాజెక్టు పనిని వేగిరంగా నిర్వహించడానికి అవసరమైన యివ్వాలని విజ్ఞప్తి చేశాను.

ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్‌లో యీ ప్రాజెక్టు కొరకు రాష్ట్రప్రభుత్వం 6 కోట్ల రూపాయలు కేటాయించిందనీ కేంద్రంనుంచి 2 కోట్ల రూపాయలు యివ్వవలసిన వాగ్దానం నెరవేర్చలేదు అని అయన అన్నారు.

ప్రాజెక్టు కాలువ, యితర నిర్మాణాలవలన వచ్చే జూన్ నాటికి 23వ మైలురాయి వరకు నీరు అందుతాయని శ్రీ సిద్ధారెడ్డి చెప్పారు. మొదటి దశ కాలువ మొత్తం పొడవు 203 కిలోమీటర్లు.

నిర్మాణ కార్యక్రమం త్వరితగతిన సాగుతున్నదనీ, మరో మూడు ఇంజనీరింగ్ సర్కిల్స్‌ను ఏర్పాటు చేయాలనీ సంకల్పించ జరిందని అయన చెప్పారు.

ప్రస్తుతం నిర్మాణానికి సంబంధించి మూడు సర్కిల్స్ ఇప్పటికే దర్యాప్తు సర్కిల్ ఉంది. బయట్ ప్రణాళిక విభాగపు మొదటిస్థాయి దర్యాప్తు పనులు సంకల్పించారు. అయితే యితర పనులు ఇంకా నిమగ్నమై వున్నాయి. కేంద్రంనుండి అడిగినంగా నాయం అవుతాయని శ్రీ సిద్ధారెడ్డి చెప్పారు. మొదటి అనగా మూడు ప్రాజెక్టులు.

కాంగ్రెస్‌నుండి ప్రధాని ప్రభృతుల సస్పెన్షన్?

సిండికేట్ నిర్ణయం: ఛార్జిషీటు అందచేత

న్యూఢిల్లీ, అక్టోబరు 30

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని, ఆమె సీనియర్ సహచరులు ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం, పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్, హోం మంత్రి శ్రీ వై. బి. చావన్‌లను కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వం నుండి సస్పెండ్ చేయాలని సిండికేట్ నాయకులు నిశ్చయించినట్లు తెలియవచ్చింది.

నవంబరు 17 న పార్లమెంటు సమావేశం ప్రారంభానికి ముందుగా శ్రీమతి ఇందిరాగాంధీ స్థానంలో నూతన నాయకుని ఎన్నుకోవలసిందిగా కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీని కోరాలనికూడా వారు నిశ్చయించినట్లు తెలియవచ్చింది.

ఈ ప్రతిపాదనలకు చాలామంది కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేటి మధ్యాహ్నం 6 పేజీల లేఖను శ్రీమతి ఇందిరాగాంధీకి పంపారు. ఇది ఛార్జిషీటు అని ఇక్కడ చెప్పబడుతున్నది.

శ్రీమతి ఇందిరాగాంధి. ఆమె నివాసంలో సమావేశం కొందరు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు జరుపుతున్నారని శ్రీ నిజలింగప్ప ఆ లేఖలో ఆరోపించారని చెప్పబడుతున్నది.

రాష్ట్రపతి పదవికి శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిగా పార్లమెంటరీపార్టీ నిర్ణయించిన విషయంలో ఎ.ఐ.సి.సి. నాటి నుండి అందించినవి కొన్ని అంశాలను ఆలేఖలో పేర్కొన్నారు. శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె సహచరులు ప్రయత్నించారని పార్టీకి వ్యతిరేకంగా వారిని ఒడిపోయారని శ్రీ నిజలింగప్ప నిందించారు. సిండికేట్ నాయకులు నేడిక్కడ సమావేశమై చర్చలు జరిపిన తదుపరి ప్రధాని ప్రభృతులను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. శ్రీ నిజలింగప్ప నేడు కాబినెట్ సమావేశానికి హాజరైనారు.

శ్రీ నిజలింగప్పను తొలగించి, ఆయన స్థానంలో కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నుకోవడం, అధ్యక్షుడు, ఎ. సి. సి. సమావేశాలు ఏర్పాటు చేయాలన్న రిక్విజిషనిస్టుల నిర్ణయం సరియైనదా కాదా అనే విషయాన్ని నిర్ణయించేందుకు ప్రధాని, ఆమె సీనియర్ సహచరులు సస్పెన్షన్ ఉద్దేశించబడినట్లు కనిపిస్తున్నది.

రిక్విజిషన్ చెల్లనేరదని నిజలింగప్ప ఆయన పక్షాన వాదించారు. రాష్ట్రపతి ఎన్నికలో పార్టీ అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డి ఓడిపోవడానికి కారణమైన విధేయులు సంజీవరెడ్డి, మొరార్జీదేశాయ్, ఎస్. కె. పాటిల్ తదితరులతో సమావేశాలు జరిపారు.

ప్రముఖ కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, శ్రీమతి సుచేత కృపలానీ, శ్రీ శ్రీరామరెడ్డి, శ్రీ మనూభాయ్ పాటిల్ కూడా సిండికేట్ నాయకులను కలుసుకొని పార్టీలోని పరిస్థితిపై తమ అందోళన వివరించారు. చూడబోతే వాజ్యమంత్రి శ్రీ మనూభాయ్ షా కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

శ్రీ నిజలింగప్పను తొలగించి, ఆయన స్థానంలో కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నుకోవడం, అధ్యక్షుడు, ఎ. సి. సి. సమావేశాలు ఏర్పాటు చేయాలన్న రిక్విజిషనిస్టుల నిర్ణయం సరియైనదా కాదా అనే విషయాన్ని నిర్ణయించేందుకు ప్రధాని, ఆమె సీనియర్ సహచరులు సస్పెన్షన్ ఉద్దేశించబడినట్లు కనిపిస్తున్నది.

రిక్విజిషన్ చెల్లనేరదని నిజలింగప్ప ఆయన పక్షాన వాదించారు. రాష్ట్రపతి ఎన్నికలో పార్టీ అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డి ఓడిపోవడానికి కారణమైన విధేయులు సంజీవరెడ్డి, మొరార్జీదేశాయ్, ఎస్. కె. పాటిల్ తదితరులతో సమావేశాలు జరిపారు.

ప్రముఖ కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, శ్రీమతి సుచేత కృపలానీ, శ్రీ శ్రీరామరెడ్డి, శ్రీ మనూభాయ్ పాటిల్ కూడా సిండికేట్ నాయకులను కలుసుకొని పార్టీలోని పరిస్థితిపై తమ ఆ

గిరిజన ప్రాంతాల రోడ్ల అభివృద్ధి

కేంద్రం నుండి రు. 2 కోట్ల సహాయం

హైదరాబాద్, అక్టోబరు 31

నక్సలైట్లు, అడవులలో వున్న గిరిజన ప్రాంతాల్లోకి వచ్చి నాక్సల్స్ అభివృద్ధి పథకాలను తమ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని రు. 2 కోట్లు సహాయం కోరింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విషయాన్ని తెలియజేస్తూ శ్రీకాకుళం జిల్లా అటవీ ప్రాంతంలో ఈ పథకాన్ని అతిముఖ్యమైనదిగా భావిస్తామన్నారు.

నక్సలైట్ల ప్రభావాన్ని అరికట్టాలంటే ఏజన్సీ ప్రాంతాల్లో సమగ్ర రోడ్లను నిర్మించాలని ముఖ్యమంత్రి అన్నారు. పోలీసు బలగాన్ని అధికంగా మోహరించినా అటవీ ప్రాంతాలలో దొంగలు పోవుటకు కష్టంగా వుంటుందని ఆయన చెప్పారు.

నక్సలైట్లను అరికట్టడం కేవలం పోలీసుల ద్వారా వారి కార్యకలాపాలను అరికట్టలేమని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామ సీమల్లో జరిగే గృహసమావేశాలు, హత్యలు, లూటీలు పాల్పడ్డ వారిని శీఘ్రంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

గిరిజనుల సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకొంటుంది. వారి అభివృద్ధికై కృషిచేస్తుందని అన్నారు.

గిరిజనుల సోలాల విషయంలో ప్రభుత్వం దృఢవైఖరిలోనున్నదన్నారు. మైదాన ప్రాంత ప్రజలు వచ్చి గిరిజనుల భూములను ఆక్రమించడంతో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. మునారారీ సర్దతిని ఇందుకోసమే ప్రభుత్వం రద్దుచేసిందన్నారు.

నక్సలైట్ల ప్రభావానికి లోనుగాకుండా గిరిజనులను ప్రభుత్వం రక్షిస్తుందని ఆయన అన్నారు.

మెదక్ జిల్లాకు పాలసరఫరా పథకం

హైదరాబాద్, అక్టోబరు 3

రోజూ రెండువేల లీటర్ల పాలను మెదక్ ప్రాంతీయులు సహకార సంఘంద్వారా సరఫరా చేయడానికి అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్ పాలసేకరణ పథకాన్ని మెదక్ జిల్లాకు విస్తృత పరచడానికి అవకాశం వుంటుందని జిల్లా అభివృద్ధి బోర్డు నిర్ణయించింది. సమావేశంలో కలెక్టర్ వివరించారు. రెండు నెలల్లో పాలశీతల కేంద్రం నెలకొల్పబడుతుంది. 10,000 రూపాయలు ఖర్చుతో ప్రస్తుత కేంద్రాన్ని యిక్కడ నిర్మించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

మహబూబ్‌నగర్, ఫరేనగర్ కాలువల క్రింద మెట్టు ఎకరాల భూమిలో ఎక్కువ దిగుబడి నిచ్చే వరిరకాలను సాగులోకి తేవడానికి 45 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

కాంగ్రెసు కార్యకర్తలకు బాష్షా ఖాన్ హెచ్చరిక

బరోడా, అక్టోబరు 31

కాంగ్రెసు కార్యకర్తలు తమ అధికార దన్ను వ్యామోహాన్ని వదులుకోకపోతే దేశం నాశనం కాగలదని దద్దాపాన నేను కాంగ్రెసు వారిని హెచ్చరించాను"

ప్రస్తుత సామరస్యలలో స్వార్థం ఎక్కువగా వుందని సీనియర్ కలిగిన కార్యకర్తలు లేకపోతే దేశం అభివృద్ధిచెందలేని సరి హద్దుగాంధీ పేర్కొన్నారు.

అంతర్జాతీయ పార్లమెంటరీ మహాసభ కార్యదర్శి

భారత్ తీవ్ర అసమ్మతి

న్యూఢిల్లీ, అక్టోబరు 31

అంతర్జాతీయ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నివేదికలో భారత దేశం గురించిన కొన్ని అంశాలు వాస్తవాలకు విరుద్ధంగా వున్నాయని భారత్ తన తీవ్ర అసమ్మతి తెలియజేసింది.

ఈ నివేదికలో వాస్తవాలను అసత్యాలతో అభివర్ణించారని అభినందించారు.

సుమారుగా సవరణలు చేయాలని నేటి ఉదయం అంతర్జాతీయ పార్లమెంటు సభా సమావేశంలో చర్చించిన తీర్మానాలపై స్పీకర్ శ్రీ ధాధీచ్ఛర్ ప్రసంగించారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహకారాన్ని అందించడం అంతర్జాతీయ సహజీవనాన్ని బలపరచేందుకూ ఈ మహాసభ స్వేచ్ఛగా వ్యవహరించాలని యిచ్చలా దీర్ఘదృష్టి తీయాలని ప్రధానాలు పరుగుగా మాట్లాడిన శ్రీ ధాధీచ్ఛర్ అన్నారు

యాబ్ ఇన్ఫినీ, ఉత్తర వియత్నాం ఉత్తర కొరియా, హ్యాదాలను ఈ మహాసభ గుర్తించడంలేదని శ్రీ ధాధీచ్ఛర్ అభ్యర్థాన్ని వివరించారు.

దేశంగా అభివృద్ధి చెందుతున్న దాదాపు అన్ని గుర్తించడానికి సూత్రమనం పాశ్చాత్య ప్రపంచ అభివృద్ధికి సంబంధించినవారా ప. రా. స అభిప్రాయాలలో నిండి పోయింది. ప్రపంచాన్ని తన దృష్టిలోనా చూపించడం మనకు స్వేచ్ఛలేదా అని శ్రీ ధాధీచ్ఛర్ ప్రశ్నించారు.

పశ్చిమాసియా సమస్య

పశ్చిమాసియా సమస్యపై ప్రధాన కార్యదర్శి నివేదిక సమస్యనిచ్చిపోయిందని. అక్కడి పరిస్థితులను వాస్తవికంగా చూచి సమస్యకు ధర్మబద్ధంగా తీర్మానాలు ప్రతిపాదించడం అత్యవసరం పరిష్కారం కనిపెట్టడమే మన ధైర్యం అవసరమని ప్రధానోపన్యాసకుడు నని శ్రీ ధాధీచ్ఛర్ గుర్తుచేశారు.

ధనిక దేశాలు పేద దేశాల అభివృద్ధిని తొలగించినట్లయితే ఎవరికంటాడి వీరినాన్ని ఆకలిని పారద్రోలివచ్చునని అందుకు సర్వులు అంతా కలిసివారాలని ఆయన కోరారు.

నవంబరు 18 న సి. డబ్ల్యు. డి. వర్క్‌షాపుల్లో సమ్మె

హైదరాబాదు, అక్టోబరు 30

సి. డబ్ల్యు. డి. కాంట్రాక్టు, శాశ్వత కార్మికులకు సమానంగా జీతాలు చెల్లించాలని ప్రభుత్వం అంగీకరించకపోతే నవంబరు 18 వ తేదీన నిరసన సమ్మె జరపాలని వర్క్‌షాప్ కార్మిక యూనియన్ తీర్మానించింది.

కార్మికులకు యింటి అద్దె అలవెన్సులు పెంచాలని, కరువుభత్యాన్ని పెంచాలను, ప్రమోషన్ పథకాన్ని పూర్తి కరువుభత్యాన్ని తిరిగి చెల్లించాలని, కరువు భత్యాన్ని పూర్తిగా చెల్లించాలని యూనియన్ జనరల్‌బాడీ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది

కొత్తగా వేతన సంఘం సిఫారసు చేసిన వేతనాల కోసం రాష్ట్ర ఉపాధ్యాయులు సాగించే పోరాటానికి, వేతనాన్ని సిఫారసుల ప్రకారం ఇంజనీరింగ్, వారి కార్మికులకు వేతనాల పెంపుకోసం సాగించే పోరాటానికి సంఘీభావాన్ని యూనియన్ తెలిపింది.

కార్యదర్శి శ్రీ అమైర్ రాం తీర్మానాలను ప్రతిపాదించారు. సత్యయ్య సభకు అధ్యక్షత వహించారు.

దిగజారుతున్న నైతిక ప్రమాణాలు

శ్రీ జయప్రకాశ్ ప్రకటన

గౌహతి, అక్టోబర్ 31

కాంగ్రెసు పార్టీలో ప్రస్తుతమున్న విభేదాలవల్ల దేశంలో నైతిక ప్రమాణాలు అంతకంతకూ పడిపోతున్నాయని సర్వోదయనాయకుడు జయప్రకాష్ నారాయణ నిన్న ఇక్కడ తెలియజేశారు.

కాంగ్రెసు ఒక మిశ్రమ సంస్థ అని, దాని, మితవాద వామపక్ష మధ్య సతమతమవుతూ రావడం ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి ఎంతో మంచిదని అన్నారు.

ప్రస్తుత సంస్థను ప్రత్యామ్నాయ మేదైనా వుందా అని ప్రశ్నించగా సర్వోదయం ఒక్కటేనని సమాధానమిచ్చారు.

కేరళలోను, పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష పార్టీలు నిజమైన ఐక్యసంఘటనలను ఏర్పాటు చేయాల్సిన మాట, కాని అవి చివర మైనదిగా కనపడుతున్నాయన్నారు.

కేరళలోని వామపక్ష ఐక్య సంఘటనలో కొన్ని మితవాద పార్టీలు చేరగలిగాయి. కాని పశ్చిమ బెంగాల్‌లో ఇటువంటి దేమీ జరగలేదన్నారు

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటనలోని పార్టీలన్నీ వామపక్ష పార్టీలుగా చిత్రీకరించబడుతున్నా సమస్యల పరిష్కారం విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తపరిచాయన్నారు.

1 భారత, పాక్, కాశ్మీరు సంబంధాలపై ప్రస్తావించగా భారత్, పాక్ దేశాలు ఇరుగు పొరుగు దేశాలని. ఉభయ దేశాల ప్రజల మధ్యనున్న సరిహద్దు కావాలని. ఉభయదేశాల ప్రజలు ఒక దేశానికి చెందిన వారేనన్నారు

నవంబరు 2 నుండి సాహిత్య వారం

రెండవ శతజయంతి సందర్భంగా నవంబరు 2 నుండి సాహిత్యవారోత్సవం జరుపుకున్నాం. దేశంలో అత్యంత ప్రాధాన్యతగల రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయి. ఇరవై రెండేళ్లుగా ఎడతెగని రాజ్యాధికారం నిర్వహించి, దేశాన్ని సంక్షోభపరిచాయి చేసిన కాంగ్రెస్ అంతరంగిక సంక్షోభంలో మునిగింది.

వివిధ వర్గాల ప్రజానీకమూ తమ తమ హక్కులకై పోరాటాలకు సమాయత్తం కావడం చూస్తున్నాం. అనేక చిక్కులలో రాష్ట్రాన్ని విశాల ప్రజానీకం ఐక్య సంఘటనకు అవకాశాలు పెరుగుతున్నాయి.

రాజకీయ పరిణామాలపై ప్రచారంలో ఆసక్తి హెచ్చుతుంది.

మన రాష్ట్రంలో ఇటీవలి కాలంలో పార్టీ, ప్రజాసంఘాలు వాయుకత్వాన విస్తృత పోరాటాలు నడిపాం.

ఈ పరిస్థితిలో ప్రజాసంఘాలకు మన రాజకీయ సందర్భం పరిణామ అవసరం ఎంతైనవుంది. అప్పుడదు సాహిత్యాన్ని పరిధిగా ప్రజల్లకి దగ్గరకు పోవడం మన కర్తవ్యంలో భాగ ప్రాధాన్యత వహిస్తుంది.

ప్రతి పార్టీ సమ్యులూ, ప్రతి పార్టీశాఖ సాహిత్య వారోత్సవ సందర్భంలో తన శక్తిమేరకు కృషిచేసి జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం.

ప్రతి గ్రామశాఖలో ఒక లైబ్రరీ ఏర్పరచండి.

పంచాయతీలూ, లైబ్రరీలు, విద్యాసంస్థలకు మన సాహిత్యం వెళ్లేట్లు చూడండి. ఇంటింటికీ మన సాహిత్యాన్ని అందించండి.

మొత్తం పార్టీ ఈ వారోత్సవంలో ఇదే తమ కర్తవ్యంగా గుర్తించి కదలండి. ఎప్పటి కప్పుడు వార్తలు విశాలాంధ్రకు పంపించండి.

విప్లవాభినందనలతో

కార్యదర్శివర్గం

ప్రజా కళాకారుల సమాఖ్య

బంజరు సత్యాగ్రహం

[1 వ పేజీ తరువాయి]

యన్. వర్మ (రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి) స్టాలిన్ బాబు (రాష్ట్ర కార్యదర్శి) ఎం. సత్యేంద్ర, వి. అమరనాథ్, వెంకటనారాయణ, కొర్రి నాగేశ్వరరావు (రాష్ట్ర యువజన ఫెడరేషన్ నాయకులు) ఎం. గోపీందరాజు, పి. వి. కె. మోహనరావు, ఎర్రన్న యువజన కార్యకర్తలు ఎం. పుల్లయ్య, జి. హనుమన్, తారి వెంకటేశ్వర్రావు, రాగిలాల రాజేశ్వరరావు, పీతేశ్వర్ రావులు తమపేర్లను చెప్పడంతోనే పనిచేశారు.

ఎమ్మెల్యేలు పేద ప్రజానీకం తరఫున పోరాడే నాయకులందరూ (మువ్వల్ కొన్ని లక్ష) అన్నారు. నక్సలైట్ నాయకులు నాగభూషణం, సమర్థించారు

ఇదివరకు 10 మంది గిరిజనులు సత్యాగ్రహం బృందంగా ఏర్పడి, ఆదివారం పత్రికా సమావేశం నిర్వహించారు. జి. సుబ్బయ్య, సుబ్బయ్య సంగీతం నాయకత్వం వహించారు

ఇదివరకు 10 మంది గిరిజనులు సత్యాగ్రహం బృందంగా ఏర్పడి, ఆదివారం పత్రికా సమావేశం నిర్వహించారు. జి. సుబ్బయ్య, సుబ్బయ్య సంగీతం నాయకత్వం వహించారు.

ఎమర్జెన్సీ కమ్యూనిస్టు ఉద్యమ కార్యాలయం నుండి అనుమతులకాలంలో నిషేధాజ్ఞలలో విద్యార్థి సమితి ఫెడరేషన్ నిల్ వ్యాసకర్తలతో సంప్రదించి ఉద్యోగి తాలూకా కార్యాలయానికి చేరింది. కార్యాలయానికి ప్రధాన గేట్లు అయిదుగురు సత్యాగ్రహులను పోలీసులు అడ్డగించారు.

ఆ తరువాత సత్యాగ్రహులు గేట్లను అడ్డంగా రైతాంగం అవారు. అనంతరం పోలీసులు సత్యాగ్రహులను అరెస్టుచేసి తీసుకు వెళ్ళారు.

నర్సరావుపేటలో 132 మంది అరెస్టు

నర్సరావుపేట, అక్టోబరు 31

నర్సరావుపేటలో ఈ రోజు 132 మంది వ్యవసాయ కార్మికులను నేడు అరెస్టు చేశారు.

200 మంది వ్యవసాయ కార్మికులు నినాదాలతో పూరేగింపు జరుపుకొంటూ తాలూకా ఆఫీసు గేటువద్ద పోలీసుల వలయాన్ని చేధించుకొని తహసిల్దార్ ముందు నిరసన చేయబోయారు. ఈ లోపుగా తహసిల్దారు అక్కడినుండి తప్పుకొన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాయకత్వాన 132 మందిని అరెస్టు చేశారు. సాయంత్రం వరకు భోజనం ఏర్పాటు చేయలేదు. అరెస్టు చేసిన వారిని వరంగల్‌కు పంపించారు. ఈ నెల 27 వ తేదీ కొత్తపేట బంజరు 600 ఎకరాలు ఆక్రమించినందుకు 47 మందిని ఒకే గదిలో వుంచారు. దీని వైశాల్యం 12 × 15 అడుగుల మాత్రమే.

అరెస్టుచేసిన 132 మందిని యెక్కడ వున్నారో తెలియక అయోమయం తికమక పడుతున్నారు. నడి చెలిలో భోజనమే లేదు. బంజరు సత్యాగ్రహులపట్ల ప్రభుత్వం వైఖరిలోను చూపిస్తున్న వైఖరిని ప్రజలు ఖండిస్తున్నారు.

మానుకోటలో 1000 మందితో బంజరు సత్యాగ్రహం

మానుకోట, అక్టోబరు 31

వరంగల్ జిల్లా మానుకోటలో ఈ నెల 27 వ తేదీన 29 గ్రామాలకు చెందిన బంజరు సాగుదార్లు సుమారు 1000 మంది తహసీల్దారు కార్యాలయంవద్ద సత్యాగ్రహం జరిపారు.

సత్యాగ్రహానికి ముందు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. వెంకటయ్య సత్యాగ్రహులకు పూలమాలలు వేసి అభినందించారు. తర్వాత తహసీల్దారు కార్యాలయం వద్ద రెండు గంటలపాటు పికెటింగ్ జరపగా పోలీసులువచ్చి సత్యాగ్రహులను అరెస్టు చేశారు. మానుకోటలో ఈ సత్యాగ్రహం అపూర్వ సంచలనం కలిగించింది.

30వ తేదీన సత్యాగ్రహం

మానుకోటలో 30 వ తేదీన సుమారు 400 మంది బంజరు సాగుదార్లు తహసీల్దారు కార్యాలయంవద్ద సత్యాగ్రహం చేశారు.

సత్యాగ్రహులలో శ్రీయుతులు వానిరెడ్డి కృష్ణారెడ్డి, ఏదుపాటి పుల్లారెడ్డి, బట్ల యాకయ్య, పెండుమాండ్ల పుల్లయ్య, లిక్కం, ఇల్లందుల పుల్లయ్య, పద్మోజు వీరభద్రయ్య, కోటగిరి వీరపుల్లయ్య, అంబరాల తిరపయ్య, పేరు మహమూద్, తాడ సోమయ్య, వల్లెపు వెంకటయ్యగార్లను మధ్యాహ్నం పోలీసులు అరెస్టు చేశారు.

మిగిలిన సత్యాగ్రహులందరినీ వెళ్ళిపొమ్మనగా "మాకు భూమిఆయనాయవ్వండి. లేదా జైలుకు తీసుకుపోండి" అని నినాదాలు ఇస్తూ అక్కడినుండి కదలలేదు. దాంతో పోలీసులు లారీలార్జీ జరపగా, సత్యాగ్రహులు ముగ్గురు గాయపడ్డారు.

అమ్మతాపురం, కంతాయపాలెం సోనా గ్రామాలనుండి సుమారు 31 మైళ్ళదూరం కాలినడకన నడిచివచ్చి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. వీరిలో మహిళలుమాత్ర అధికసంఖ్యలో పాల్గొన్నారు

సత్యాగ్రహానికి ముందు మానుకోటలో

కైలాస విస్కోర్ మార్గం కనుగొన్న పటేల్ సమీపంలో జన్మించినందున చరిత్రలో నర్సరావుపేటకు ప్రత్యేక స్థానం వున్నదని, ఈ సమస్యలను పరిష్కరించి మార్గాలు చూపవలసి వుందని శ్రీ పటేల్ తెలియజేశారు.

పటేల్ 31 వ జయంతి సందర్భంగా అలాగే పాల్గొనుటకు ఎంతో కష్ట సమస్య అవుతుందని శ్రీ పటేల్ తెలియజేశారు.

పరుగల్లు తాలూకాలో ఫారెస్టు బంజరు సాగుదార్ల సత్యాగ్రహం

వరంగల్, అక్టోబరు 31

వరంగల్ తాలూకా రోళ్లగుడి, పంచుగుడి, పంచుగుడి, పంచుగుడి, పాలకుర్తి, బంజరు సాగుదార్లు, సత్యాగ్రహానికి సుమారు 600 మంది గ్రామస్థులు మేళ తాళాలతో సుమారు రెండు మైళ్ల దూరం ఊరేగింపుగా వరంగల్ వచ్చి తహసీల్దారు ఆఫీసుకు వెళ్లారు.

ఈ సత్యాగ్రహానికి శ్రీ సుబ్బయ్య జిల్లాకార్యదర్శి వహించారు.

12 మంది పాతిక రోజులకాలం పాటు దార్లు వదలకుండా జిల్లా గిరిజనులను పోయ పర్యవేక్షించారు. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కొంత సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. దేవి నాయకత్వం కరెక్టుగా కార్యాలయం చుట్టుపక్కల గ్రామాలలోని 21 మంది సత్యాగ్రహం జరిపారు.

సత్యాగ్రహానికి ముందు శ్రీ కొండవల్లి గోపాలరావు, శ్రీ మోహనరావు సత్యాగ్రహం లను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా గిరిజన సంఘ కార్యదర్శులు శ్రీ సీతారాం, తమ్మన్న వర్గాల కార్యక్రమాలను నాయకత్వం వహించారు. 2 గంటలకు అరెస్టు అయిన వారిని విడుదలచేశారు.

తరువాత పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి మేకా రామోదేశ్వరరావు బంజరు సత్యాగ్రహంలో పాల్గొన్నవారిని అభినందిస్తూ ప్రసంగించారు.

గన్నవరంలో 75 మంది సత్యాగ్రహం

గన్నవరం, అక్టోబరు 31

గన్నవరంలో దాదాపుగా దేశంలోని 75 మంది సత్యాగ్రహం చేశారు.

ఈ సత్యాగ్రహానికి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రోజా సుబ్బారావు, తిమ్మరేపి రాజారావు, కొనగాల వెంకటేశ్వరరావు నాయకత్వం వహించారు.

తమిళనాడు గన్నవరం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. యస్. ఆర్. ఆంజనేయులు సత్యాగ్రహం సన్నద్ధంచి చూడాలనుకొని బంజరుసత్యాగ్రహం నిర్వహించారు. వారిని అభినందించారు.

ఫొటోలకు పడుతూ నాయకులందరినీ అన్నారు. సత్యాగ్రహాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. వారిని అభినందించారు.

రేపల్లెలో

రేపల్లెలో ఈ రోజు తాలూకా ఆఫీసు ముందు ఈ నెల 27 వ తేదీన సత్యాగ్రహం జరిపారు. కార్యకర్తలు పాల్గొని ప్రసంగించారు. కొండవల్లి సాంబశివరావు, కొత్త సత్యనారాయణ, జీవితాల జీవనాన్ని సత్యాగ్రహం దారికి నాయకత్వం వహించారు.

నవంబరు 2 నుండి సాహిత్య వారం

రెండవ శతజయంతి సందర్భంగా నవంబరు 2 నుండి సాహిత్యవారోత్సవం జరుపుకున్నాం. దేశంలో అత్యంత ప్రాధాన్యతగల రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయి. ఇరవై రెండేళ్లుగా ఎడతెగని రాజ్యాధికారం నిర్వహించి, దేశాన్ని సంక్షోభపరిచాయి చేసిన కాంగ్రెస్ అంతరంగిక సంక్షోభంలో మునిగింది.

వివిధ వర్గాల ప్రజానీకమూ తమ తమ హక్కులకై పోరాటాలకు సమాయత్తం కావడం చూస్తున్నాం. అనేక చిక్కులలో రాష్ట్రాన్ని విశాల ప్రజానీకం ఐక్య సంఘటనకు అవకాశాలు పెరుగుతున్నాయి.

రాజకీయ పరిణామాలపై ప్రచారంలో ఆసక్తి హెచ్చుతుంది.

మన రాష్ట్రంలో ఇటీవలి కాలంలో పార్టీ, ప్రజాసంఘాలు విస్తృత పోరాటాలు నడిపాం.

ఈ పరిస్థితిలో ప్రజాసంఘాలకు మన రాజకీయ పరిణామ అవసరం ఎంతైనవుంది. అప్పుడదు సాహిత్యాన్ని పరిధిగా ప్రజల్లకి దగ్గరకు పోవడం మన కర్తవ్యంలో భాగ ప్రాధాన్యత వహిస్తుంది.

ప్రతి పార్టీ సమ్యులూ, ప్రతి పార్టీశాఖ సాహిత్య వారోత్సవ సందర్భంలో తన శక్తిమేరకు కృషిచేసి జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం.

ప్రతి గ్రామశాఖలో ఒక లైబ్రరీ ఏర్పరచండి.

పంచాయతీలూ, లైబ్రరీలు, విద్యాసంస్థలకు మన సాహిత్యం వెళ్ళేట్లు చూడండి. ఇంటింటికీ మన సాహిత్యాన్ని అందించండి.

మొత్తం పార్టీ ఈ వారోత్సవంలో ఇదే తమ కర్తవ్యంగా గుర్తించి కదలండి. ఎప్పటి కప్పుడు వార్తలు విశాలాంధ్రకు పంపించండి.

విప్లవాభినందనలతో

కార్యదర్శివర్గం

ప్రజా కళాకారుల సమాఖ్య

నవంబరు 2 న కృష్ణాజిల్లా పార్టీ జనరల్ బాడీ

శ్రీ రాజేశ్వరరావు ప్రసంగం

విజయవాడ, అక్టోబరు 31

నవంబరు 2వ తేదీ పుదయం విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో విజయవాడ పట్టణం, కృష్ణా జిల్లా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, అభిమానుల సంయుక్త సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మద్దిన రాజేశ్వరరావు "నేటి రాజకీయ పరిస్థితులు - పార్టీ కార్యక్రమం"పై ప్రసంగిస్తారు.

ఈ సమావేశం ప్రాధాన్యతను గమనించి జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి పార్టీ సభ్యులు, అభిమానులు అంతా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి, విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శులు ప్రకటిస్తున్నారు.

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం

నవంబర్ 2 సాయంత్రం మూడు గంటలకు విజయవాడలో కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ అత్యవసర సమావేశం జరుగుతుందని యిదే నోటీసుగా భావించి సభ్యులందరూ హాజరయ్యేవారని శ్రీదారపి నాగభూషణరావు కోరుతున్నారు.

నవంబరు 17 న ఢిల్లీ ప్రదర్శనలో పాల్గొనేవారికి ప్రత్యేక బస్సులు

విజయవాడ, అక్టోబరు 31

నవంబరు 17 న పార్లమెంటుముందు జరగబోయే నిరుద్యోగ వ్యతిరేక ప్రదర్శనలో విద్యార్థులు, యువజనులు పాల్గొనేందుకు వీలుగా విజయవాడనుండి బస్సులు ఏర్పాటు చేయదల్చారు.

ఈ బస్సులు నవంబరు 13 వ తేదీన్రాత్రికి విజయవాడనుండి బయలుదేరి నవంబరు 17 న ఢిల్లీ చేరతాయి.

ప్రదర్శనానంతరం మార్గ మధ్యలోని ముఖ్య ప్రదేశాల గుండా తిరిగి విజయవాడకు చేరతాయి. మొత్తం 10 రోజులకు పోవడమవుతుంది. సహా 125 రూపాయలు అవుతాయి. ప్రదర్శనలో పాల్గొనేవారు బస్సులలో సీట్లు రిజర్వేషనుకు 50 రూపాయలు నవంబరు 8 వ తేదీలోగా ఈ క్రింది ఎడ్రసుకు అందేట్టు పంపాలి. తర్వాత వచ్చినవారికి సీట్లుగ్యారంటీ వుండదు.

అడ్రసు: కొల్లి నాగేశ్వరరావు,
మూడవ రోడ్డు,
విజయవాడ - 4.

రాష్ట్ర అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి విశ్వాసం

నవంబరు 1 న ప్రజలకు సందేశం

హైదరాబాద్, అక్టోబరు 31

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం యిస్తూ రాష్ట్రాభివృద్ధిపట్ల విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయన సందేశం ఇలా వుంది.

"ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నాడు రాష్ట్ర ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు.

మన ఎదుటనేకు సమస్యలను తీర్చి దిద్దడానికి మనం గత 13 ఏళ్లుగా సతత ప్రయత్నాలు చేస్తున్నాం. మనం సాధించిన విజయాలు అవసరాలకు బాలకపోయినా విస్మరించదగినవి మాత్రంలేవు. ఇటువంటి పరిస్థితిలో మనం ఒకసారి వెనుకకు తిరిగి మనం సాధించిన విజయాలను గమనిస్తే, భవిష్యత్తుపట్ల ఆత్మవిశ్వాసం జనించగలదు.

రాష్ట్రపు లాభాలు, పరిపాలన ప్రాంతాలలో పెట్టు పెట్టాలని, పోషణం పెరుగుతుంది, మౌలికాభివృద్ధి, శ్రీశైలం హైడల్ స్కీము, కొత్తగూడెం, రామగుండం థర్మల్ స్టేషను మరియు ఇతర పెద్ద పరిశ్రమలు నిర్మాణ దశలో వున్నవి. ఇవన్నీ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడగలవని నా విశ్వాసం.

మన ప్రణాళికలు విస్తృతమైనవి. మరింత పెట్టుబడులు అవసరమవుతాయి. ప్రస్తుత పరిస్థితులలో దీనిని నేను దృష్టి పెట్టవలసిన అవసరం వుంది.

తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేక నిధులు సమకూర్చుట. రాష్ట్ర స్థాయి అభివృద్ధి పథకాలు పూర్తిచేయడం, రాష్ట్ర మరియు ఇతర ప్రాంతాలలో పరిశ్రమలు కల్పించడం మొదలైనవి రాష్ట్రాభివృద్ధికి దోహదపడతాయి.

ఇటువంటి ప్రణాళికలు అమలుపర్చడానికి నా ప్రభుత్వం అన్ని విధాల పనిచేస్తుంది. ప్రజల సహకారం లేకుండా ఏ పథకాలు విజయవంతం కావు. కనుక ప్రజలు ఒక దేశానికి చెందిన వారేనన్నారు

సదేల్‌కు శ్రీ పథక్ జోహార్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 31

లోక్‌సభ సభ్యులు శ్రీ సదేల్ మరణించడం పట్ల సంతాపం ప్రకటించారు. సదేల్ గడుసు చేసిన సేవలను పరిస్థితులను ఎదుర్కొని పనిచేసిన తీరు ప్రశంసనీయం. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు.

సదేల్ 34 వ జయంతి సందర్భంగా ఆయన పాల్గొనలేకపోయారని శ్రీ పథక్ తెలియజేశారు.

విస్సన్న పేటలో 100 మంది సత్యాగ్రహం

విస్సన్నపేట అక్టోబరు 31

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా విస్సన్నపేటలో సమితి కార్యాలయంవద్ద సుమారు 100 మంది బంజరు సాగుదార్లు ఈ నెల 28వ సత్యాగ్రహం చేశారు. శ్రీ గోదా వెంకటేశ్వరరావు దానికి నాయకత్వం వహించారు. సమితి ఆఫీసు మీ నేతలకు మెమొరాండం సమర్పించారు.

ఆలమూరులో 100 మంది సత్యాగ్రహం

అలమూరు, అక్టోబరు 31

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా కపిలేశ్వరపురం, మామిడిపల్లి, శ్రీరాంపురం, అనంత గ్రామాలనుండి సుమారు 150 మంది బంజరు సత్యాగ్రహులు ఆ మూడూ తాలూకా ఆఫీసువద్ద యన్న స్థలాలకు వచ్చారై సత్యాగ్రహం జరిపారు. సత్యాగ్రహం చేసినవారు సత్యాగ్రహులు, సిద్ధాంతపు నాగేశ్వరరావు, జుత్తుక సత్యనారాయణ నాయకత్వం వహించారు.

30 తేదీ సత్యాగ్రహం

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి, అంగర దింతలూరు, జొన్నాడలనుండి సుమారు 160 మంది బంజరు సత్యాగ్రహులు బంజరుపై ఇళ్ళస్థలాలను పట్టాలు తీసుకుని చేస్తూ అలమూరు తాలూకా ఆఫీసు యెదుట ఈ నెల 31 తేదీన సత్యాగ్రహం జరిపారు. శ్రీయుతులు పాలంకి వెంకటరావు, పీర శ్రీనివాసు, గుణ్ణం సూర్యనారాయణ, మిడి శెట్టి సుబ్బారావు నాయకత్వం వహించారు.

పిఠాపురంలో 150 మంది సత్యాగ్రహం

పిఠాపురం, అక్టోబరు 31

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంలో డిప్యూటీ తహశీల్దారు కార్యాలయం యెదుట ఈ నెల 29 వ తేదీన 150 మందితో బంజరు సత్యాగ్రహం జరిగింది. ఈ సత్యాగ్రహులు తోటపూడి, మారవపూడి, పిఠాపురం, పాతయిసుకుల్లి కొత్తయిసుకుల్లి గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మికులు. శ్రీయుతులు పట్టాల దిన్న, మెట్టి సూర్యారావు, రావు శ్రీరంగారావుకుడు, కె. వీరాస్వామి, వరహాల తమ్మయ్య, పి. సత్యనారాయణ ది. సత్యరాజు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు.

కోపూరులో 120 మంది సత్యాగ్రహం

నెల్లూరుజిల్లా కోపూరు తాలూకా పహాడ్ దారు కార్యాలయం ఎదుట సుమారు 120 మంది వ్యవసాయ కార్మికులు ఈ నెల 29 న బంజరు సత్యాగ్రహం జరిపారు.

తరుమంచి, రామలింగాపురం, ఉప్పులపాడు గ్రామాల నుండి సత్యాగ్రహులు ఊరేగింపుగా వచ్చి సత్యాగ్రహం జరిపారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ఎం. చిన్నబ్బయ్య, సభ్యులు పాలూరి నీలకంఠయ్య, జి. పాపయ్య పి. రంగయ్య సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు

28 వ తేదీన 150 మంది సత్యాగ్రహం

కోపూరు తాలూకా వేగూరుచెర్వు బంజరు సాగుదార్లు "వేగుంటపాడు" వేగూరు, కండ్రిక గ్రామాలనుండి సుమారు 150 మంది బంజరు సత్యాగ్రహులు ఈ నెల 28వ తేదీన ఎర్రబెందలాపేటలో పాలనకన ప్రదర్శ

రేడియో
ఆదివారం నవంబరు 2
శక 1891 ★ కార్తీక 11

నల్లగొండ జిల్లాలో

5 వేల ఎకరాల బంజరు ఆక్రమణ : మరో 10 వేలు ఆక్రమణకు సన్నద్ధం

దేవరకొండ, భువనగిరి, రామన్నపేట, హుజూర్‌నగర్ తాలూకాల్లో మహోధృతంగా సాగుతున్న పోరాటం

హైదరాబాదు, అక్టోబరు 30

నల్లగొండ జిల్లా దేవరకొండ, భువనగిరి, రామన్నపేట, హుజూర్‌నగర్ తాలూకాల్లో బంజరు సాగుదార్లు యీ నెల 28వ తేదీన సుమారు 5,000 ఎకరాల బంజరుభూములను ఆక్రమించారు. మరో 10 వేల ఎకరాల బంజరు భూమి ఆక్రమించాలని నిర్ణయించుకున్నారు.

పై తాలూకాలలో యింతవరకు ఆక్రమించిన బంజరు, యింకా ఆక్రమించాల్సిన బంజరు భూముల వివరాలపై ఆ యా తాలూకా కార్యదర్శులు వచ్చిన వార్తలలో విపులంగా యిచ్చారు.

నల్లగొండజిల్లా నిండుమూరు, గన్నేర్లపల్లి, హుజూర్‌నగర్‌లలో అక్టోబరు 24, 25, 27 తేదీలలో బంజరు సాగుదార్ల సదస్సులో జరిగాయి. ఎ. పి. టి. యు. సి. ఆధ్వర్యంలో శ్రీ తోళ్ళపల్లి సత్యనారాయణ పై మూడు సదస్సులకు ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, శ్రీ దర్శనాలి. జిల్లా కిసాన్ సభ అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి, తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ సర్వతరెడ్డి, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ రామకర్ష, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ సి. రాములు, పలువురు ప్రసంగించారు.

500 మందితో నిండిన మూరు రోడ్డులో వాగులపై వంతెనల అవసరత

అత్మంపేట, అక్టోబరు 30

గుంటూరుజిల్లా, నర్సరావుపేట - అత్మంపేట రోడ్డులో 7 వాగులున్నాయి. అరికపుడూడి వరిగపుడిల్లా ఆ వాగులు ఉధృతంగారావటం వల్ల రాకపోకలు స్తంభించిపోవటం, అంతేగాక ఎన్నో ప్రమాదాలు సంభవించటం పరిపాటైపోయింది.

ఈ నెల 18 వ తేదీన పాకాలపాడు వాగు ఉధృతంగారావటంతో అందులోనునిగి ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. గతంలో అత్మంపేటకు సమీపాన వున్న చిన్న వంతెన వద్ద రోడ్డు అవసరతవల్ల అర్. టి. సి. బస్సు, లారీ పడిపోవటం జరిగింది.

ఇరువైపుల వాగు ఉప్పొంగి ప్రవహించటం వల్ల బస్సులు, లారీలు నిలిచిపోవటం జరుగుతుంది. ఇటీవలనే ఒక ఎడ్లబండి వాగులో పడిపోయింది.

ఇక రోడ్డు పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారై, బస్సులు సకాలానికి రాకపోవుట, చెడిపోవటంవల్ల ప్రయాణీకులు యిబ్బందులు పడుతున్నారు.

ఈ విషయమై పరిష్కారానికి ఎన్నిసార్లు పత్రికలద్వారా తెలియజేసినా చెవికెక్కినట్లు లేదు.

కనుక నర్సరావుపేట - అత్మంపేట రోడ్డులో వున్న వాగులపై వంతెనలు నిర్మించాలని, రోడ్డు పరిస్థితిని మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సత్వరమే సరైన వంతెనల నిర్మాణం జరగకపోతే ప్రజలు, ప్రజాతంత్ర వాదులంతా ఆందోళన చెయ్యాలని తాలూకా యువజన సంఘ కార్యవర్గ సభ్యుడు శ్రీ పున్నా కోటేశ్వరరావు పత్రికా ప్రకటన చేస్తున్నారు.

మొరార్జీ కమిటీ సిఫార్సుల తిరస్కరణకు విజ్ఞప్తి

కడప, అక్టోబరు 30

జీవిత బీమా ఏజెంట్ల సమస్యపట్ల ప్రముఖ కరంగా తయారైన మొరార్జీ పార్లమెంటరీ కమిటీ సిఫార్సులను, కార్మిక వ్యవహారాల మంత్రిత్వశాఖ నిర్లక్ష్యం చేయరాదని ఆంధ్రప్రదేశ్ ఉపప్రాంతాల్లో ఏజెంట్ల కార్యవర్గ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. శ్రీ జి. సుబ్బారాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశం అక్టోబరు 22 వ తేదీన స్థానిక బ్రాంచి ఆఫీసులో జరిగింది.

5 సంవత్సరాల వర్షిస్తు గల్పతి ఏజెంటుకు గ్రాట్యుటీ ఇవ్వడం సౌకర్యం కలిగించడం సరిగా లేనందున దీన్ని తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు.

రూరల్ డిస్పెన్సరీల హెచ్చింపుకై విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 30

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 20 వేల గ్రామాలు వుండగా, ప్రస్తుతం 600 రూరల్ డిస్పెన్సరీలు మాత్రమే కలవని, ప్రస్తుత అవసరాలకు యివి చాలవు గనుక, వెంటనే వీటి సంఖ్యను పెంచవలసిందిగా ఇటీవల యిక్కడ జరిగిన ప్రదేశ్ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్స్ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రదేశ్ సంఘ అధ్యక్షులు శ్రీ కపరాజ్ మోహన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. వివిధ సమస్యలపై తీర్మానములు చేశారు.

కాళహస్తిలో భారీ వర్షాలు

కాళహస్తి, అక్టోబరు 30

కాళహస్తి పరిసర ప్రాంతాలలో ఈ నెలారంభంనుండి 24 వ తేదీ వరకు 24 అంగుళాలవర్షం పడింది. ఇటీవల కాలంలో కాళహస్తి తాలూకాలో ఇంతటి వర్షం పడి వుండలేదు.

ఈ వర్షం రైతులు నాట్లు వేసుకొనుటకు చాలా ఉపయోగించనది. చెరువులు తుంటలు అన్నీ నిండాయి. ఈ వర్షాలకు స్వర్ణముఖి నది ఉధృతంగా ప్రవహించింది. ఒకటి రెండు రోజులు బస్సు ట్రాఫిక్ బంద్ైంది

కొప్పరపు సుబ్బారావు స్మారక నాటకోత్సవాలు

గొల్లపోలు, అక్టోబరు 29

1970 జనవరి 15, 16, 17 తేదీలలో గొల్లపోలులో జరుగు శ్రీ కొప్పరపు సుబ్బారావు స్మారక నాటక కళాపరిషత్ సప్తమ వార్షికోత్సవాలలో నాటక పోటీలలో ఉత్తమ ప్రదర్శనకు ప్రథమ బహుమతి రు. 1001, ద్వితీయ బహుమతి 501. ఇవ్వబడుతుంది.

ప్రథమ, ద్వితీయ విశేషబహుమతులతో ప్రదర్శనావకాశం పొందిన మిగిలిన సమాజాల వారి గొల్లపోలు నుండి వెళ్ళుటకు మూడవ తరగతి రైలు బస్సులు రద్దుచేయబడుతుంది.

వివరాలు శ్రీ నువ్వల వెంకటరత్నం కార్యదర్శి గొల్లపోలుకు రాసి పొందవచ్చును.

ఆంధ్రనాటక కళాపరిషత్ సర్వసభ్య సమావేశం

గుడివాడ, అక్టోబరు 29

ఆంధ్ర నాటక కళాపరిషత్ సర్వసభ్య సమావేశం నెల 15 వ తేదీన గుడివాడ శరత్‌టాకీస్‌లో ఉపాధ్యక్షులు శ్రీ కొత్త వెంకట్రామయ్య అధ్యక్షతన జరిగింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ వరల సూర్యచంద్రరావు పరిషత్ కార్యకలాపాలను సమీక్షించారు.

అధ్యక్షులుగా శ్రీ ఎం. ఆర్. అప్పారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కొత్త వెంకట్రామయ్య, శ్రీ పి. జి. బెనర్జీ, శ్రీ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

బ్రాకెట్ జూదం వల్ల పతనమౌతున్న పేద కుటుంబాలు

రామచంద్రపురం, అక్టోబరు 30

తూర్పు గోదావరి జిల్లా, రామచంద్రపురంలో విపరీతంగా పెరిగిన బ్రాకెట్ జూదం మూలంగా చిన్న, మధ్య తరగతి ప్రజలు పతనమయ్యే ప్రమాదమేర్పడింది.

వీటిని అరికట్టుటకు అధికారులు శ్రద్ధ చూపక పోవటం వల్లనే యిది పెచ్చుపెరిగి పోతున్నాయి.

సంపాదించిన డబ్బు బ్రాకెట్ జూదం పాలైనది. యింటివద్ద భార్య డబ్బులడిగితే యింటిముఖంకూడా చూడనివారు ఉన్నారు.

ఇలాంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి. అనేక చిన్న ఉద్యోగులు, గుమాస్తాలు, రిక్షా కార్మికుల కుటుంబాలు పైతం వీటిమూలంగా పతనమయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది.

కనుక వీటి నివారణకు గట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికార్లకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ దుంగాని సత్యనారాయణమూర్తి కోరుతున్నాడు.

వైద్య ఉద్యోగులకు సహకార హౌసింగ్ సొసైటీ ఏర్పాటు

కడప, అక్టోబరు 31

వైద్యోద్యోగుల గృహ వసతికొరకై ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఒక సహకార సొసైటీని ఏర్పాటు చేసింది.

ఈ యూనియన్ సర్వసభ్య సమావేశం ఈ నెల 22 న జరిగిన సందర్భంగా సహకార హౌసింగ్ సొసైటీ కార్యవర్గాన్ని యెన్నుకొన్నారు.

అధ్యక్షులుగా శ్రీ వి. జీవరత్నం, కార్యదర్శిగా శ్రీ పి. శ్రీనివాసప్పను, కోశాధికారిగా శ్రీ యస్. రామాంజనేయులు డైరెక్టర్లుగా మరో 5 గురు ఎన్నికయ్యారు.

వైద్యోద్యోగులకు అన్యాయం

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

గుంటూరు, అక్టోబరు 30

సాంకేతిక అర్హతగల వైద్యోద్యోగుల వేతనస్కేళ్ళ నిర్ణయంలో జరిగిన తీవ్ర అన్యాయాలను ముఖ్యమంత్రి వెంటనే కలగజేసుకుని తొలగించి, న్యాయం జరుగుటకు చేయాలని ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గుంటూరు బ్రాంచి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అక్టోబరు 25 వ తేదీన జరిగిన సమావేశంలో విజ్ఞప్తి చేసింది.

ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ యిచ్చిన సమ్మెనోటీసును అలక్షపరుస్తూ తీర్మానించారు.

కాళహస్తిలో లలిత సంగీత, నృత్య, ఏకపాత్రాభినయ పోటీలు

కాళహస్తి అక్టోబరు 31

కాళహస్తి శ్రీ నటరాజ నాట్యమండలి పదకొండవ వార్షికోత్సవం సందర్భంగా అక్టోబరు 19, 20 తేదీలలో స్థానికోన్నత పాఠశాల ఆవరణలో ఏకపాత్రాభినయ, లలిత సంగీత నృత్యపోటీలు జరిగాయి.

బహుమతి ప్రదాన సభలో కార్యదర్శి శ్రీ టి. కె. పద్మనాభం వార్షిక నివేదికను చదివిన అనంతరం శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యం శ్రీ ఆర్. ఎం. సి. వి. రాజాపతి లలిత కళలపై ప్రసంగించారు.

కుమారి ఎ. సరస్వతి బహుమతి ప్రదానం చేశారు.

ఏకపాత్రాభినయ పోటీలలో పినాకపాణి 'మహా రథి కర్ణ' పాత్రధారి శ్రీ పి. చెంగల్రాయుడుకు ప్రథమ బహుమతి, 'భక్త కుచేల' పాత్రధారి శ్రీ కె. మునిరెడ్డికి ద్వితీయ బహుమతి. 'బాలవంద్ర' పాత్రధారి శ్రీ కె. ఆర్. కె. రెడ్డికి తృతీయ బహుమతి లభించాయి.

సాంఘిక పోటీలో ప్రాయాలవివుంది' నటించిన శ్రీ పి. మదన్‌కు ప్రథమబహుమతి. 'సుదిర్శనం' నటించిన శ్రీ టి. రమణయ్యకు ద్వితీయ బహుమతి, 'నేను లజపతి కాదనలుకే'నటించిన ఎం. టి. పాల్ కు తృతీయబహుమతి లభించాయి.

లలిత సంగీత పోటీలో ప్రథమ బహుమతి శ్రీ వి. గౌరీశంకర్‌కు, ద్వితీయ బహుమతి కుమారి టి. విజయలక్ష్మికు, నృత్య పోటీలో ప్రథమ బహుమతి కుమారి పి. తులసి స్వర్ణలతకు, ద్వితీయ బహుమతి కుమారి వి. మల్లీశ్వరికి వచ్చాయి.

దుర్భర స్థితిలో కోనసీమరహదార్లు

(విశాలాంధ్ర విలేకరి)

అంబాజీపేట, అక్టోబరు 31

తూర్పు గోదావరిజిల్లా కోనసీమలోని ప్రధాన రహదార్లన్నీ అతి ప్రమాదకర దశకు చేరుకున్నాయి. ముఖ్యంగా కొత్తపేట నుండి ముక్కామలవరకు, గన్నవరం నుండి రాజోలువరకు గల రహదార్లు అత్యంత బీభత్సంగా తయారయ్యాయి. బాధ్యులైన అధికార్లు సత్వరం సరైన చర్యలు తీసుకొననిచో రానున్న ప్రమాదాలకు వారే బాధ్యత వహించాల్సి వుంటుంది.

కోనసీమలో ఇటీవలి కాలంలో రస్తాపై లారీ గణనీయంగా పెరిగింది. కానీ అందుకు అనుగుణ్యంగా రహదార్లులేవు. అనేక ప్రాంతాలలో కనీసం 'డైవర్షన్' రోడ్లు వేయడం అత్యావశ్యకంగా పరిణమించింది. కొత్తపేట - అంబాజీపేట మార్గంలో ముఖ్యంగా పరిస్థితి మరీ ఘోరంగా వుంది. రోడ్డును మార్చాలని ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గుంటూరు బ్రాంచి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి అక్టోబరు 25 వ తేదీన జరిగిన సమావేశంలో విజ్ఞప్తి చేసింది.

ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ యిచ్చిన సమ్మెనోటీసును అలక్షపరుస్తూ తీర్మానించారు.

కరీంనగర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంఘం

కరీంనగర్, అక్టోబరు 31

కరీంనగర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంఘ సమావేశం కరీంనగర్‌లో ఈనెల 19వ తేదీన శ్రీ యస్. వి. యాదవ్ అధ్యక్షతన జరిగింది. కంట్రాక్టర్ శ్రీ వి. రామన్న సమావేశం ఏర్పాటు చేయడం జిల్లాలో వెనుకబడిన తరగతుల ప్రజల అభివృద్ధికి కృషిచేసే ఒక సంస్థను నెలకొల్పాలని ఎందరో వ్యక్తులు ప్రసంగించారు.

శ్రీ వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా సమ్మయ్య, కోదండరామయ్య, ఉపాధ్యక్షులుగా, పొన్నాల వెంకటేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా వి. కామయ్య వంటి కార్యకర్తలు, కార్యదర్శులుగా, తెలిందాది కోశాధికారిగా, 18 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయారు.

శారదానికేతనం ఉపాధ్యాయులకు వేతనాలు నాస్తి

గుంటూరు, అక్టోబరు 31

గుంటూరు పట్టణంలోని శారదానికేతనం మేనేజ్‌మెంటు ఎంప్లాయీస్ యూనియన్ క్రింద కి వెళ్ళడంతో ఉపాధ్యాయులకు గత జూలై నెల నుండి జీతాలులేక మల మల మాడిపోతున్నారు. విద్యాధికార్లకు వీరి పరిస్థితి ఏమీ పట్టినట్లు లేదు. వెంటనే మేనేజ్‌మెంటు, విద్యాధికార్లు కలిసి ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే యిచ్చేటట్లు చూడవలసిందిగా కోరుతున్నారు.

అధ్యక్ష కార్యదర్శులచే లక్ష రూపాయలు స్వాహా

కరీంనగర్ జిల్లా చేనేత సహకార సంఘంలో

కరీంనగర్ అక్టోబరు 31

కరీంనగర్ జిల్లా చేనేత సహకార సంఘ ధనం సుమారు లక్ష రూపాయలను సంఘ అధ్యక్షుడు శ్రీ యం. రాజలింగం (గర్జకుర్తి) కార్యదర్శి శ్రీ వి. నారాయణ(బొమ్మకల్) స్వాహా చేయడంతో, సంఘ కార్యకలాపాలు కుంటుపడి, చేనేత కార్మికులు పనులులేక వలసపోవలసిన దుస్థితి ఏర్పడింది.

గత 15 సంవత్సరాలుగా వీరు ఉద్యోగులు సంఘ అధ్యక్ష కార్యదర్శులుగా చెలామణీ అవుతూ వచ్చారు. జిల్లాకాంగ్రెసు నాయకులు శ్రీ బొక్కా రావు అను యాయులైన బొక్కారావు వత్తాసుతో గత 15 సంవత్సరాలనుండి వీరు జిల్లా సహకారసంఘ సభ ఒకటికూడా జరపకుండా కాలం వెళ్ళబుచ్చారు.

15 సంవత్సరాల క్రితం వీరికిగల ఆస్తిపాస్తులను, యిప్పుడు వీరికిగల ఆస్తిపాస్తులను ప్రభుత్వం పరిశీలించితే వీరి బండారం బయటపడుతుంది. రక్షణనిధి పేరులో సంఘ సభ్యులనుండి వసూలుచేసిన రు. 1108/- లు వీరే కాజేశారు.

ఆంధ్రేశారు. వీరిపాశ్చిమలకు కట్టిన అప్పు నగర్ కాంపేలోని యిళ్ళను, ఒక్కొక్కరి వద్ద రు. 110/- వసూలుచేసి యిళ్ళు యిచ్చారు.

వీరికోవాటు. వీరిదగ్గర ఇందువులు గోదు కొండ సాయయ్య, బూర రాజయ్య కలిసి చేనేత కార్మికులకు పన్నుగానే నిర్మించిన యిళ్ళను పెత్తందార్లకు, భూస్వాములకు అమ్మివేశారు. వారందరు దుమ్మక్కయి క్యాషియర్ శ్రీ పి. గోపాలన్‌ను ఉద్యోగం నుండి తొలగించారు.

దీంతో సభ్యులు అధ్యక్ష, కార్యదర్శులపై అభియోగ తీర్మానం పెట్టి, నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోగా జరిగింది.

ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు గాజుల రాజయ్య, చూట్ల మీయ్యగార్లను నిర్బంధంలోవుంచి, తమకే మెజారిటీవున్నట్లు దొంగ తీర్మానం చేసి ప్రభుత్వానికిపంపారు.

తర్వాతవారు నిర్బంధం నుండి బయటకు రాగానే పై విషయం డిప్యూటీ రిజిస్ట్రారుకు తెలిపారు. కాని రిజిస్ట్రారు యీ విషయం పట్టించుకోవడంలేదు. వెంటనే డిప్యూటీరిజిస్ట్రారును బదిలీచేసి, ద్రోహంపై కఠిన చర్యలు తీసుకుని వీరి చేనేత కార్మికులకు న్యాయం చేకూర్చవలసిందిగా చేనేత కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విజయవాడ రిటైల్ డ్రాట్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

విజయవాడ, అక్టోబరు 31

విజయవాడ రిటైల్ డ్రాట్ మర్చంట్సు అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు ఈనెల 25 వ తేదీన శ్రీ జె. వి. రమణమూర్తి అధ్యక్షతన జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీ వంకాయల రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ మాజేటి దానారావు, కార్యదర్శిగా శ్రీ గమిరి జగన్మోహనరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ నున్న బలరామ కృష్ణారావు, మరో 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

విజయవాడ పబ్లిషర్స్, బుక్ సెల్లర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

విజయవాడ, అక్టోబరు 31

విజయవాడ పబ్లిషర్స్, బుక్ సెల్లర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఈనెల 26 వ తేదీన శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది

శ్రీయుతులు బెల్లంకొండ రామదాసు, వాడేల నారాయణరావు మృతికి యీ సమావేశం గారవ సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించింది.

రాష్ట్రంలోని ప్రచురణ కర్తలను, పుస్తక విక్రేతలను సంఘటితపరచి రాష్ట్ర సంఘాన్ని స్థాపించుటకు నవంబరు 23 వ సర్వసభ్య సమావేశం విజయవాడలో ఏర్పాటు చేయాలని, దానికి విజయవాడ పబ్లిషర్స్ బుక్ సెల్లర్స్ అసోసియేషన్ కన్వీనర్‌గాబాడీగా వ్యవహరించాలని తీర్మానించారు.

చిగురుపాడు పరపతి సంఘం ఎన్నికలు

అత్మంపేట, అక్టోబరు 30

గుంటూరుజిల్లా నిడుదవోలి తాలూకా చిగురుపాడు సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గ ఎన్నికలు యిటీవల జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీ ఆకుల కోటయ్య కార్యదర్శిగా శ్రీ అప్పన్న సుబ్బారావు, సహాయకార్యదర్శులుగా శ్రీయుతులు నిర్మలేకల వెంకయ్య, ఎనుముల నాయయ్య, కుంచా వెంకటరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (సం. ప్ర.)

గీత పారిశ్రామిక సంఘ వార్షిక సంబరం

హైదరాబాదు, అక్టోబరు 30

ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక సహకార సంఘ ఇయర్ఎండ్ బోర్డు సమావేశం ఈ నెల 23 వ తేదీన శ్రీ వి. రామలు అధ్యక్షతన జరిగింది.

ఈ సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ యం. బుచ్చయ్య వ్యవహరించి ఈ సమావేశం గత సంతాపాన్ని వెలిబుచ్చుతూ తీర్మానించింది.

ప్రధాని చొరవ తీసుకోవాలి

(4 వ పేజీ తరువాయి)

వాటికి దక్షిణదిక్కైన న్యాయంటిని కడుగ జేయడమూ సత్వరంగా జరిగిపోతేనే తెలంగాణా ప్రాంతంలో చిత్తశుద్ధి, ప్రజాతంత్ర భావములకల వర్గాలయొక్క న్యాయపూర్వకమైన అనుమానాలూ, ఆందోళనలూ తొలగిపోవడానికి తోడ్పడుతుంది.

ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ యొక్క సమైక్యతనూ, సమగ్రతను కాపాడాలని కోరే నిజమైన శక్తులకు, ముఖ్యమంత్రి బాధ్యతను చేపట్టిన ప్రకారం సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. కాబట్టి తాను రాజీనామాచేసి, ఉభయ ప్రాంతాలకూ ఆమోదయోగ్యుడైన తెలంగాణా నాయకుడికి ముఖ్యమంత్రిత్వం దఖలుచేస్తే, ఎంతో ఉపయోగకారి అవుతుంది. ఐక్యతా శక్తులను బలపరచినట్లవుతుంది. కాని శ్రీ బ్రహ్మానందరెడ్డి యీనాడు వేర్పాటువాదులు తమ వేర్పాటువాదాన్ని వదలుకోవాలని పట్టుదలచేయడం విచారకరం. ఇందువల్ల ప్రత్యేకవాదుల పట్టుదల పెరగడమూ బ్యాకవాదులు కొంతమంది విప్లవాలలో వేర్పాటువాదం వైపుకు మొగ్గడమూ సంభవించే ప్రమాదమున్నది.

ఇదే సమయం

ఇప్పుడు తెలంగాణా ఉద్యమం పల్లదశలో ఉంది. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొని ఉన్నవి. వ్యవసాయ కార్మికులు, పేద రైతులు భూమికోసమూ, యువకులు విద్యార్థులూ నిరుద్యోగ నిర్మూలన కు ఆంధ్రప్రదేశ్ ఉభయ ప్రాంతాల్లోనూ పట్టుదలతో పోరాడుతూ పోరాడుతూ వస్తున్నారు. తెలంగాణా సమస్యను పరిష్కరించడానికి యిది మంచి అవకాశం. ఇక దీర్ఘకాలం ఆలస్యంచేస్తే, ఆరోగ్యకరమైన యీ ఉద్యమాలు ప్రత్యేక తెలంగాణా వాదంతో దారి పెడదారులుపట్టే ప్రమాదమేర్పడవచ్చు. ముఖ్యమంత్రి, కేంద్ర ప్రభుత్వమూ చిత్తశుద్ధిగా రాష్ట్ర ఐక్యతను కోరుతున్నట్లయితే వెంటనే తెలంగాణా సమస్యా పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలి.

స్వతంత్రపార్టీ విచ్ఛిన్నకులు

ఈ సందర్భంలో స్వతంత్రపార్టీ విచ్ఛిన్న ప్రక్రియను పేర్కొనాలి. తెలంగాణా ఉద్యమం ఉధృతంగా నడిచేటప్పుడు తమ పార్టీ యొక్క సంకుచిత ప్రయోజనాలకోసం ప్రత్యేక తెలంగాణావాదాన్ని బలపరచారు. ఇప్పుడు జాతీయంగా తెలంగాణా ఉద్యమ తరంగంతో ఆంధ్రప్రాంతం ఎప్పుడూలేని విధంగలేవడిస్తున్నారు. స్వతంత్రపార్టీ "నాయకులు "ఆంధ్రులకొరకే ఆంధ్రమనే విధాన మివ్వాలి. ఇటీవల తెలంగాణా సమస్యా పరిష్కారానికి పరిస్థితులు ఆశ్చర్యకరంగా అనుకూలంగా ఉన్నాయి. ప్రధాని ఇందిరా గాంధీ ఇక నాంతమాత్రమూ జాగుచేయకుండా చొరవ తీసుకోవాలి.

హైదరాబాద్‌జిల్లాలో 102 లక్షల రూపాయలు చేకూరించాలని జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ గోష్టీలో కలెక్టర్ శ్రీ నరసింహారావు ఈనెల 20 వ హైదరాబాదులో అన్నారు.

కరీంనగర్ జిల్లా చేనేత సహకార సంఘం

కరీంనగర్, అక్టోబరు 31

కరీంనగర్ జిల్లా చేనేత సహకార సంఘ సమావేశం ఈనెల 19 వ తేదీన శ్రీ యస్. వి. యాదవ్ అధ్యక్షతన జరిగింది. కంట్రాక్టర్ శ్రీ వి. రామన్న సమావేశం ఏర్పాటు చేయడం జిల్లాలో వెనుకబడిన తరగతుల ప్రజల అభివృద్ధికి కృషిచేసే ఒక సంస్థను నెలకొల్పాలని ఎందరో వ్యక్తులు ప్రసంగించారు.

శ్రీ వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా సమ్మయ్య, కోదండరామయ్య, ఉపాధ్యక్షులుగా, పొన్నాల వెంకటేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా వి. కామయ్య వంటి కార్యకర్తలు, కార్యదర్శులుగా, తెలిందాది కోశాధికారిగా, 18 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయారు.

రిక్షా లైసెన్సు పద్ధతి రద్దు చేయాలి

రాష్ట్ర కార్మికమంత్రికి కాకినాడ రిక్షా డ్రైవర్ల యూనియన్ అధ్యక్షునివిజ్ఞప్తి

కాకినాడ, అక్టోబరు 30

రిక్షాలకు లైసెన్సుల పద్ధతి రద్దుచేయాలనీ, జాతీయం చేయబడిన బ్యాంకులనుంచి రిక్షా డ్రైవర్లకు బడ్జెటు మంజూరు చేయాలనీ, రాష్ట్ర కార్మికమంత్రిని కాకినాడ రిక్షా డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు డా. హుస్సేన్ కలుసుకొని అర్థించారు.

కాకినాడలో 2800 రిక్షా డ్రైవర్లకుగాను 900 రిక్షాలు మాత్రమే వున్నాయి. రిక్షా లైసెన్సులు రద్దు చేయాలనీ, బ్యాంకుల నుండి పథకాలు మంజూరు చేయాలనీ, ఒప్పందాన్ని పద్ధతిలోనున్న యజమానులు అమలుకి పనిచేయాలనీ, కోర్కెలు చదివారు.

తిరిగి ఈ కోర్కెలపై కోర్కెల వారం నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.

దర్శి తాలూకాలో చేపట్టకై కేంద్రం గ్రాంటు

కురిచేడు అక్టోబరు 29

నెల్లూరు జిల్లా దర్శి తాలూకాలో కరువు నివారణనుండి, మార్కెటింగు సదుపాయాలనిమిత్తం కొనసాగించిన ఆందోళనను గుర్తించి, కేంద్ర ప్రభుత్వం దర్శినుండి మార్కాపురం, పుల్లలచెరువుండి ముప్పరాజుపాలెమీదుగా నిమకొండవరకు రెండు రోడ్లను రు. 20/- లక్షలు మంజూరు చేసినట్లు 1970 మార్చిలోగా యీ పనులు పూర్తి చెయ్యవలసిందిగా పుల్లలచెరువు చేనేతలు కానల నర్సయ్య శ్రీ రావిపాటి సదానంద తెలిపారు.

రోడ్లు బస్సులు తిరిగిపోవటం ఈ పాటికి పెట్టిరిపేశు.

ఎస్వీకోటపురం ప్రాంతాల్లో పట్టిఇసుక వుంటుంది రోడ్డు కనబడదు.

అమలాపురం తాలూకాలోని ప్రధాన సహకార్లు ఇందుకు విన్నంగా ఏమీ లేవు ఇక్కడుకుల కాలంనాటి తారు రోడ్లు రూపం చెడి గోతులు పడిపోయాయి. కోనసీమలోని మిగతా రెండు తాలూకాలన్నా ఈ తాలూకాలో బస్సులు కడ్డీ హెచ్చు. రోడ్డు ప్రమాదాలు కూడా ఈ తాలూకాలోనే హెచ్చుగా సంభవిస్తున్నాయి. అంబాజీపేట, అమలాపురం, ముమ్మిడివరం మండల ప్రాంతాల్లోను కె. పెదపూడి పులిలేరుమధ్య వంటి ప్రాంతాలలోను వెంటనే 'డైవర్షన్ రోడ్డు' వేయడం అత్యావశ్యకం. కాల్వ వారగల ప్రధాన రహదార్లన్నింటిని వెడల్పు చేయడంతోబాటు కట్టుదిట్టంగా, దృఢమైన రోడ్డు నిర్మించాల్సి వుంది. ఈ విషయాన్ని అధికార్లు వెంటనే గుర్తించి కదలవలసివుంది.

ఇప్పటికైనా మేల్కొని రానున్న ప్రమాదాన్ని నివారించాలని ప్రజానీకం కోరుతుంది. కోనసీమలోని ప్రధాన రహదార్లన్నీ ఏమెంట్ రోడ్లుగా మార్చాలని విజ్ఞప్తి చేస్తుంది.

కరీంనగర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంఘం

కరీంనగర్, అక్టోబరు 31

కరీంనగర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంఘ సమావేశం కరీంనగర్‌లో ఈనెల 19వ తేదీన శ్రీ యస్. వి. యాదవ్ అధ్యక్షతన జరిగింది. కంట్రాక్టర్ శ్రీ వి. రామన్న సమావేశం ఏర్పాటు చేయడం జిల్లాలో వెనుకబడిన తరగతుల ప్రజల అభివృద్ధికి కృషిచేసే ఒక సంస్థను నెలకొల్పాలని ఎందరో వ్యక్తులు ప్రసంగించారు.

శ్రీ వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా సమ్మయ్య, కోదండరామయ్య, ఉపాధ్యక్షులుగా, పొన్నాల వెంకటేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా వి. కామయ్య వంటి కార్యకర్తలు, కార్యదర్శులుగా, తెలిందాది కోశాధికారిగా, 18 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయారు.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని, అధ్యాత్మ రామాయణ కీర్తనలు; 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పాలం పనులు; 7.00 తె. వా: 7.15 సంగీతకణ, సీతమ్మ కథ; 7.30 'అమర వాణి' హైదరాబాదు; 7.45 హిందీ పాఠం; 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 బొమ్మరిల్లు; 9.15 ప్రసార సమాప్తి.

10.00 రేడియో సంగీత సమ్మేళనము; 10.50 విరామ సంగీతము; 11.00 రేడియో సంగీత సమ్మేళనము; 11.55 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 రంగవల్లి; 1.30 అం. వా: 1.40 పవిడి పంటలు; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 వి. వి. సుబ్రహ్మణ్యం. వయొలిన్; 3.00 సంక్షిప్త శబ్ద చిత్రం; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం:

విశాలాంధ్ర

1969 నవంబరు 1 శనివారం

తెలంగాణా సమస్య పరిష్కారానికి అత్యంత అనుకూలంగా ఉన్న పరిస్థితి

ప్రధాని ఇందిరాగాంధీ చొరవ తీసుకోవాలి

కొంతకాలంగా నడుస్తున్నట్టుగా తెలంగాణా తిరిగి వార్తల్లోకెక్కుతూ వచ్చి, ప్రత్యేక తెలంగాణా విద్యార్థి నాయకుడు మల్లికార్జున్ ఆమరణ నిరాహారదీక్ష సాగుతున్నది. చెన్నారెడ్డిగారి ప్రకటనమీద విశాలాంధ్రావతరణ దినోత్సవాన్ని విశాలాంధ్ర వ్యతిరేక దినంగా జరపాలని పిలుపిచ్చింది. ప్రకటనలూ బహిరంగసభలూ, ఆందోళనలవారి నిరాహార దీక్షలూ ఆ నవంబరు 1వ తేదీ నుంచి జరుగుతాయి.

ప్రత్యేక తెలంగాణావాదం ఉద్దేశం కొంత వల్ల బర్త మారి నిజమే. "మెరుపుయుద్ధం" లాంటి పద్ధతులు ప్రత్యేక తెలంగాణాను వెంటనే సాధిస్తాయని అనుకున్నారు. దౌర్జన్యాలూ, దుంతగాలూచేసి భయపడితే, తెలంగాణాలోని కోస్తా రాయలసీమ ప్రాంతీయులు పారిపోతారనీ ప్రత్యేక తెలంగాణా ఆవరణలో యేర్పడిపోతుందనీ కొంతమంది ఆలోచించారు - కూడా. చివరికి పద్ధతుల పద్ధతుని నర్వత్రా తెలుస్తున్నాయి. మొట్టమొదట తెలంగాణా ఎన్. జి. ఓ. లకూ, ఉపాధ్యాయులకూ యీ తెలివి కలిగింది. ఈ విధమైన వ్యర్థపోరాటాన్ని విరమించి వెనుకకి చేరారు. వ్యాపార వర్గాలు విశ్వహర్తాళ్ళు, ప్రదర్శనలూ, దౌర్జన్యాలతో వ్యాపారాలు సాగక, తీవ్రమైన నష్టాలపాలై వాళ్ళు వెనుకంజవేశారు. ప్రత్యేక తెలంగాణా ఆందోళనను అగ్రశ్రేణిశక్తియైన విద్యార్థిలోకం తమ్మివేసినట్లు నిరవధిక సమ్మె పోరాటం సాగింది. ఒక సంవత్సరం వదులుకోగొట్టుకున్న తరవాత. వాళ్ళు పోరాటాన్ని ఉపసంహరించుకుని స్కూళ్ళూ కాలేజీలూ హాజరౌతున్నారు.

ప్రత్యేక తెలంగాణావాదులు శిబిరంలో ఒక విధమైన నిస్పృహ ఆవహించింది. ఇంత దీర్ఘకాలం యింత ఉధృతంగా సాగినపోరాటం విఫలమైందే అని చింతపడుతున్నారు. ఈ కారణంగా యీసమస్య కొంత మనస్తాపాలూ అభిప్రాయ భేదాలూ పొడచూపాయి. అందువల్లనే చెన్నారెడ్డి ప్రకటనమీద మొక్కుబడి 10 సామూహిక సత్యాగ్రహం జనప్రవాహ కాలేక మూడువందలమంది సాగనబోతున్నారన్న సత్యాగ్రహసంఖ్య జరుగకపోవటం మిరాకిలే నే మూడువేల మంది కాలేదు. కొండా లక్ష్మణ్ మరికొంతమంది నాయకులూకూడా ఈ సత్యాగ్రహంలో పాల్గొనలేదు. చెన్నారెడ్డి వీళ్ళను తూలనాడారు. కొండాలక్ష్మణ్ ప్రకటనమీద రాజీనామా పెట్టారు. అంటే ప్రత్యేకతెలంగాణా వదులుకున్నారు అనికాదు. చెన్నారెడ్డి వర్గానికీ, తెలంగాణా కాంగ్రెస్ కమిటీకీమధ్య కొండాలక్ష్మణ్ వర్గానికీ ఎత్తుగడలను గురించిన భేదాభిప్రాయాలున్నాయి. హింసా దౌర్జన్యాలతోనూ ప్రకటనాల వద్దకుడు కావాలని చెన్నారెడ్డి దట్టమైన వ్యవహార పద్ధతుల్లో ముందు తెలంగాణా కాంగ్రెస్ కమిటీని గుర్తించేటట్టు, తద్వారా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం సాధించాలంటారు - కొండాలక్ష్మణ్. ఇందుకు అఖిలభారత స్థాయిలో కాంగ్రెసుయొక్క అంతరంగిక రాజకీయ విధేయాల మనమూనాలు కోరాలనీ అంటారు. ఇకపోతే యస్. యస్. వి. సి.యస్.పి. లాంటి ఎల్లర పార్టీలూ కొందరు స్వతంత్రులు ప్రత్యేక తెలంగాణా కోరే కాంగ్రెసువాదుల్ని కాంగ్రెస్ నుంచి రాజీనామాచేసి, ప్రకటనమీద కాంగ్రెసు వ్యతిరేక వేదికగా బలపరచాలంటున్నారు. కొండాలక్ష్మణ్ దీని కొప్పుకోలు. మరి శ్రీధరరెడ్డి పోటీ ప్రకటనమీద 1972 వరకూ ప్రత్యేక తెలంగాణా ఉద్యమం సాగినప్పటికి దీర్ఘకాలిక పథకం తయారు చేస్తున్నది.

కోరిక బలహీన పడ్డదనికాదు

పై వివరణనుంచి ప్రత్యేక తెలంగాణా వాదుల్లో అసలా కోరికే బలహీనపడ్డదని అర్థం చేసుకోకూడదు. ఇన్ని నెలలు సాగిన మెరుపు పోరాట ఎత్తుగడలో నమ్మకంమాత్రం నన్నగిల్లింది.

తీవ్ర సంక్షోభాత్మకంగా ఇన్ని ప్రస్తుత జాతీయ సమస్యలూ, ఇండియాను గురించి ప్రపంచ జాతులు, హర్యానా కథలూ, మరోవైపు రాష్ట్రాంతర్గత తీవ్రమైన సరిహద్దు వివాదాలూ, ప్రత్యేక తెలంగాణా వాదులకు నిండికేట్‌యొక్క మద్దతూ సహకారం,

శ్రీ చంద్రరాజేశ్వరరావు

(భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి)

ఇవన్నీ ప్రస్తుత నడ్డుపడుతున్నాయి. ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని మరీంచే ఉంగరంలాగా ఉపకరిస్తాయి. కాని కేంద్ర ప్రభుత్వంమాత్రం నిర్లక్ష్యంగా జాగు చేస్తూంది.

నిజానికి ఔదాసీన్యానికి తావులేదు; ఉండవలసిందీ కూడా. ఉద్యోగుల సమస్యల పరిష్కారం, తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధికారాల విస్తరణా వాటికి పట్టబద్రమైన హామీలు తెలంగాణా మిగులు నిధులూ వాటిని తెలంగాణా అభివృద్ధికి వినియోగించడం. అంటే ప్రత్యేక తెలంగాణా ఉద్యమం తలెత్తడానికి కారణమైన మౌలికాంశాలేవీ పరిష్కరించ బడలేదు.

ప్రస్తుత తెలంగాణా ఉద్యమాన్ని ఆవహించిన వ్యాపకం గర్భితమైన ప్రతిష్టంభన కొంతకాలం కొనసాగినట్లే. ప్రస్తుతం దేనెమ్మదుర్గాన్ని సుస్థిర పరిస్థితుల్లో మరల ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ఉనుకుతించిన ఉద్యమతో రేగే అవకాశముంది.

ఇప్పటికరక ప్రధాని అక్టోబరు పథక ప్రకటన ఒక్కటే కేంద్ర నాయకత్వం తీసుకున్న అనుకూల చర్య. కాని అక్కడ్నుంచి ప్రకటించిన యీచర్యా క్రమం కూడా మందకొడిగా, అర్థాంతరంగా నడుస్తున్నది తెలంగాణా మిగులు నిధులను తేల్చవలసిన ధార్గవా కమిటీ యింతవరకు నివేదికఅందజేయలేదు

ఉద్యోగవసతులూ - వ్యవస్థీకరణా

తెలంగాణా ఉద్యోగుల ప్రమోషనూ సమానీకరణమూ, సంతరిసమూ మొదలైన సమస్యలను విచారించడాని కేర్పడిన ఉన్నతాధికారం వంతం ఇస్తుందే నని ప్రారంభించింది. మిర్యాల ఉద్యోగుల నియామకానికి పట్టబద్రమైన హామీ ఇచ్చేందుకు వీలుంటుందా అనే సమస్యను పరిశీలించి వాంచూ కమిటీ నివేదిక సమర్పించింది. అలాంటి పట్టబద్రమైన గ్యారంటీ యివ్వడానికి రాష్ట్రాంగరీత్యా వీలులేదని నిర్ధయాంకొచ్చింది అదిచేయాలంటే పార్లమెంటుకు హక్కులేదు. మరో రాష్ట్రాంగ నిర్మాణసవి యేర్పడి పద్ధయం చేయాలన్నది. అందువల్ల ఆవరణయుక్తమైన ప్రత్యామ్నాయ పథకాన్ని సూచించింది. గెజిటెడ్ క్లాసుకి తక్కువగా ఉండే తరగతుల ఉద్యోగాలను నర్వేసు కమిషన్ పరిధినుంచి తొలగించి. జిల్లా కలెక్టర్ల అధికారం క్రింద చేర్చితే ఆవరణలో తెలంగాణా మిర్యాల ఉద్యోగ నియామకాలకు హామీ యేర్పడుతుందని సూచించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీవరకే ఆ పద్ధతి అమలుపరుస్తున్నట్టూ యీసాటికి 2000 కొత్తఉద్యోగాలను సృష్టించి వాటిలో మిర్యాలనే నియమించినట్టూ ప్రకటించింది.

సత్వర ఆర్థికాభివృద్ధి

ఇక తెలంగాణా ప్రాంతాన్ని ఆర్థికంగా సత్వరాభివృద్ధి చేయాలనే విషయానికొ సే: రాష్ట్రప్రభుత్వం పోలంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి రు. 8 కోట్లూ. జిల్లాకొక కోటిచొప్పున రు. 9 కోట్లూ యీ సంవత్సరానికి కేటాయించింది. ఈ దర్యాప్తు తీసుకున్నందుకు సంతోషమే. కాని భార్గవకమిటి తెలంగాణా మిగులు నిధుల మొత్తం తేల్చితేనే తప్ప తెలంగాణా అభివృద్ధికి నికరమైన రూపమూ, అమలు పరచేహామీ యేర్పడవు. వనుల అభివృద్ధికొరకై ఆంధ్ర ప్రాంతంలో మన్యవిస్తీర్ణాన్ని రక్షణనిస్తుందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించవలసి ఉన్నది. దీనివల్ల తెలంగాణా అభివృద్ధికి యెక్కువ నిధులను తేల్చవలసిన

(మిగతా 3 వ పేజీలో)

తెలంగాణా ప్రాంతీయ కమిటీకి విస్తృతమైన చట్టబద్ధ అధికారాలు

పైనపేర్కొన్న దర్యాప్తులోపాటు తెలంగాణా ప్రాంతీయకమిటీ అధికారాలను విస్తృత పరచడం

రు. 1000 లు పార్టీ నిధి వాగ్దానం

నూతక్కి గ్రామ కమ్యూనిస్టు శాఖ సమావేశంలో

మంగళగిరి, అక్టోబరు 31

గుంటూరు జిల్లా నూతక్కి గ్రామ కమ్యూనిస్టుల సమావేశం శ్రీ అన్నపురెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన యీ నెల 21 వ తేదీన జరిగింది.

విశాలాంధ్ర సంపాదకులు, రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ తన ఇల్లేమీ పర్యటనను గురించి, దేశ పరిస్థితులు, బంజరు సత్యాగ్రహం వగైరా విషయ అంశాలపై వివరించారు

సమావేశంలో పార్టీ నిధికి 150 మంది చెయ్యిరూపాయలు వాగ్దానం చేశారు.

పెనుపల్లపూడి శాఖ సమావేశం

పెనుపల్లపూడి కమ్యూనిస్టుశాఖసమావేశం శ్రీ షేక్ మొహిద్దీన్ అధ్యక్షతన జరిగింది. శాఖా సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణమూర్తి కార్యక్రమంనిర్వహించారు. సమావేశానికి సుమారు 100 మంది హాజరయ్యారు.

రాష్ట్రకమ్యూనిస్టు నాయకులు, విశాలాంధ్ర పత్రిక సంపాదకులు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ దాకీయ అంతర్జాతీయ రాజకీయాల వివరించారు. బంజరు పోరాటాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

నవంబరు 12 సమ్మెకు టీచర్లు సన్నద్ధం:

కృష్ణా, గుంటూరు, విశాఖ జిల్లాలలో

విజయవాడ, అక్టోబరు 30

1966 సెమినార్ ఆమోదించిన కోఠారి కమిషన్ వేతనాలను ఉపాధ్యాయులకు రాష్ట్రప్రభుత్వం అమలు జరపాలని అందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గ్రాంట్లు యివ్వాలని డిమాండ్‌చేస్తూ ఆంధ్ర ప్రాంత ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సంఘం యిచ్చిన పిలుపు ననుసరించి నవంబరు 12 న జరిగే సమ్మెను జయప్రద మొనర్చాలని గుంటూరు, కృష్ణా, విశాఖ జిల్లాల ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానించాయి.

విజయవాడ ఎ.పి.టి.యు. కార్యాలయంలో ఈ నెల 26 వ తేదీన జరిగిన సమావేశానికి జిల్లా గిల్డు అధ్యక్షుడు శ్రీ వల్లూరుపల్లి వెంకటసుబ్బారావు అధ్యక్షత వహించారు.

గుంటూరు హిందూకాలేజీ హైస్కూలు ఆవరణలో ఈ నెల 26 న జరిగిన సమావేశానికి జిల్లా గిల్డు కార్యదర్శి శ్రీ పి. గురవారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ రెండు సమావేశాలకు 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర కార్యకార్యవరణసంఘ కన్వీనరు శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ. ఎన్నిత్యాగాలకు సిద్ధపడైనా ఈ న్యాయమైన కోర్కెను సాధించుకోవాలని అన్నారు.

జాయింట్ స్థాయిలో ఐక్య కార్యవరణ సమితులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

విశాఖజిల్లా ఐక్య కార్యవరణ సంఘ సమావేశం విజయనగరంలో ఈనెల 26 న శ్రీ చేబ్రోలు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది.

నవంబరు 12 న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని తీర్మానించారు.

శ్రీ వి. కృష్ణమూర్తి ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదికను, ఆర్థిక నివేదికను, ఏకగ్రీవంగా ఆమోదించారు.

రెండునెలల బోనస్‌కు అభ్యర్థన

ఉయ్యూరు పంచదార కార్మికులచే

ఉయ్యూరు, అక్టోబరు 31

స్వేచ్ఛ మార్కెట్ ద్వారా పంచదార ఫ్యాక్టరీ యజమానులు లాభాలు దాగా సంపాదించారు. గాన రెండునెలల బోనసు యివ్వవలసిందని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇప్పటికే వచ్చిన సందర్భంలో కె.సి.పి అండ్ కె. కె. సి వర్కర్సు యూనియన్ మెమోరాండం సమర్పించింది.

యూనియన్ అధ్యక్షులు శ్రీ గంగిరెడ్డి వెంకట్రామయ్య, ఈ మెమోరాండాన్ని అందజేశారు.

ఆ మెమోరాండంలో ఇంకా యిలా వుంది.

రెండవ పేజీ బోర్డు నిపాసుల్లోను వెంటనే ప్రకటించాలనీ, పేజీబోర్డు నిపాసులు ప్రకటించేగా ప్రతి కార్మికునికి తాత్కాలిక భృతిగా రు. 30 లు యివ్వాలని కోరారు.

పంజాబులో ముగ్గురు మాజీమంత్రులతోసహా 16 మంది అరెస్టు

అమృతసర్, అక్టోబరు 30

కీ॥ శే॥ దర్శన్‌సింగ్ ఫెరుమాన్‌ను బలపరచే ముగ్గురు మాజీమంత్రులు శ్రీయుతులు ఇకర్‌సింగ్, నాథ్‌సింగ్, పి. యస్. మజీతాలోసహా మొత్తం 16 మందిని నేడు రయ్యాన్దగ పోలీసులు అరెస్టు చేశారు.

పంజాబ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ బసంత్‌సింగ్, మాజీ పార్లమెంటు సభ్యుడు లేఖసింగ్ అదాల్‌ఖాన్, జ్ఞాన్‌సింగ్ రారేవాలా, మాజీ మంత్రి శ్రీ మోహిందర్ సింగ్‌ఖన్నా, అమృతసర్ పబ్లిక్ కాలజ్ అధ్యక్షులు జైఖాన్‌సింగ్ అరెస్టయిన వారిలో ముఖ్యులు.

సభలు - సమావేశాలు

ఎపిటీఎస్‌యు యూనియన్ కార్యకర్తల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ పి. శ్రీరామమూర్తి, ఎన్నెస్ గోదావరి జిల్లా పర్యటన సందర్భంలో నవంబర్ 1 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఏలూరులోని గాంధీ జాతీయ విద్యాలయంలో సభ జరుగుతుంది.

ప్రగల్భాలుమానివరద బాధితులకు సత్వర సాయం అందించాలి

మహాశయా!

గత మే నెలలో సంభవించిన తుఫాను, వరద బాధితులకు తగిన సహాయం చేస్తామని ప్రభుత్వం పదేపదే ప్రకటనలు చేసుటయే గాని, ఆచరణలో జరగలేదు. ఇండ్లు కూలిపోయి వారికి కొందరికి సహాయం అందనే లేదు.

బంగాళాఖాతంనుండి అగ్నికులక్షత్రియులు 10 మైళ్ళు తలమీద, పశువులు, కావళ్ళు, నావలమీద చేపలను నాగాయలంక మార్కెటునకు చేర్చునానవలయును. అనేక రకాలచేపలతో శనివారం రాత్రికే మార్కెట్‌కు చేరుకుంటారు.

మార్కెట్టులో ఇష్టమైన నాటి మెరుపిల్లా వుంది. కాని మార్కెట్టుదారులు తలదాచుకొనుటకు చాలదు. వర్షాలు పడినట్లయితే, ప్రజల బకాసు వెంట, యిసుక్తిపుర దూరాలు పెట్టుకొనుటకు భారీ దారక, కృష్ణా నదీ తీరాన పెట్టుకొనాల్సి వస్తుంది.

కనుక ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామిక డైరెక్టరుగారి, వారి సిబ్బంది ఒకసారి ప్రత్యక్షంగా చూచి వారికి కొన్ని వసతులు కల్పించినచో మార్కెట్టు అభివృద్ధి కాగలదు.

మార్కెట్టుకు మరో బిల్డింగ్, కాంపౌండు గోడ, పేవ్‌మెంటు, ఆధునిక పద్ధతిలో గిడ్డంగులు ఏర్పాటుచేయాల్సివుంది. ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామిక డైరెక్టరును విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు

వేములపల్లి రాజగోపాలరావు

అవనిగడ్డ

డాక్టరులేని పెద్దగోపతి ఆరోగ్యకేంద్రం

మహాశయా!

బమ్మనపంచాయతీ సమితిలోని పెద్దగోపతి గ్రామంలో 4 సంవత్సరాలక్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పారు.

నగదు డిపాజిట్లు చెల్లించుటకు, స్థలాన్ని సమకూర్చుటకు స్థానికప్రజల శక్తికిమించిన విరాళాలను భరించారు. ఆ విరాళంలోనే ఒక పక్కా షెడ్డు తాత్కాలికంగా నిర్మించి యివ్వబడింది.

ఈ ఆరోగ్య కేంద్రానికి చుట్టుప్రక్కల 50, 60 గ్రామాలకు అనుబంధించిన 3 ఉపకేంద్రాలను ఏర్పాటు చేసి, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని నియమించారు.

కాని, ఆరేళ్ళ ఉద్యోగుల కొరతతో నడవబడుతున్న ఈ కేంద్రంలో భారీలు పూర్తి చేయకపోగా ఉన్నవారిని బదిలీ చేయుటం, వివరణ డాక్టరును కూడా బదిలీ చేశారు.

డాక్టరును బదిలీచేసి యిప్పటికి 5 మాసాలయినా మరో డాక్టరును నియమించక పోవటం చాలా విచారకరం.

ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చాలా దూరంలోవున్న నేలకొండపల్లి డాక్టరును, తత్వాత వైరా కేంద్రం డాక్టరును ఇన్‌ఛార్జిగా పెట్టినప్పటికీ నెలకొకసారయినా వారు వచ్చిపోవుటవలన పరిసరాల రోగపీడిత ప్రజలవారు భరించలేనంతగా తయారయింది.

కనుక వెంటనే డాక్టరును నియమించటంతోపాటు మిగతా భారీను కూడా పూర్తి చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టరును కోరుతున్నాం.

ఇట్లు

పంపెన రామారావు

కాలువల్లి బసవయ్య

బమ్మన.

జూనియర్ కాలేజీలలో బాలికలకు ఫీజు రద్దు చేయాలి

మహాశయా!

ఇంతవరకూ హయ్యర్ సెకండరీ పాఠశాలలలో 11 వ తరగతి వరకు ఉచితంగా చదువుకొనుటకు సౌకర్యం కలిగిందారు.

కాని, హయ్యర్ సెకండరీ పాఠశాలల స్థానే జూనియర్ కాలేజీలో రెండేళ్ళ ఇంటర్మీడియట్ కోర్సు పెట్టటంతో బాలికలకు వుండే ఉచిత విద్యాసౌకర్యం రద్దయి జూనియర్ కాలేజీలో ఫీజు చెల్లించాల్సిన అవసరం ఏర్పడింది.

మధ్య తరగతి తల్లిదండ్రులు ఫీజులు చెల్లించే శక్తి లేక వారి పిల్లలను జూనియర్ కాలేజీలో చేర్పించుటలేదు.

కనుక ప్రభుత్వం బాలికలందరికీ జూనియర్ కాలేజీలో నైనా ఫీజును రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నాను.

ఇట్లు,

కె. జయలక్ష్మి

తాడేపల్లిగూడెం.

కత్తిరింపులు

విధ్వంసకులు

ఉభయ కమ్యూనిస్టుపార్టీలనాయకత్వాలూ సంయుక్తంగా సమావేశమై ప్రస్తుతపరిస్థితి పరిణామాలపై శ్రీ దాంగే చేసిన హెచ్చరిక మార్క్సిస్టుపార్టీ తిరస్కరించడం అనుకోకుండా జరిగిందేమోకాని, నిజానికి నంబూద్రిపాద్‌కూ అనేకమంది కేరళ మార్క్సిస్టు నాయకులూ ఆశ్చర్యం కలిగిందనడానికి దేముంటే బెంగాల్ ఐక్యసంఘటన అంతరంగిక వ్యవహార క్రమంలో కేంద్ర సంఘటన ప్రభావం ఎలాగిస్తుందో ఆశ్చర్యంగా నిశ్చయానికి వారసమేకేరళ ఐక్య సంఘటన విశాలదానికి అంత గట్టిగా కృషిచేసిన సుందరయ్య, నంబూద్రిపాద్‌లు ముందుకు కూచుని తోటి నాయకులు కమ్యూనిస్టు పార్టీలో సహకారం కొనసాగించే విస్తారేమో చూడవలసివుంది. కేరళలో అన్నంతమంది "పెద్ద పార్టీ" అభిమానులు, 'వర్గపక్షపాత' అభిమానులూ బెంగాల్‌లోనూ ఉన్నారు. "విదారణ" దెబ్బకి నంబూద్రిపాద్ బయటికి రావటమే కమ్యూనిస్టుపార్టీ మరి యితర పార్టీలు పాలనేసంచేసిన సంయుక్తమంత్రులనూ తప్పుతో వీరు బెంగాల్ ప్రమాదకరమైన ప్రభుత్వాన్ని పాలించడం సాధ్యమని నమ్మేస్తున్నారు. కేరళలో ప్రధానమైన మార్క్సిస్టుపార్టీ సాధారణ సభ్యులలో చాలా దాగూడా "వీలు తప్పిన" ప్రకటనలు చేయడం మొదలు పెట్టవచ్చు.

రాజీనామా చేసినప్రకటనలో నంబూద్రిపాద్ మొక్కు అనుకు వల్లబడటానికి కారణమేమో విశ్వసనీయంగా చెప్పకపోతే ఆనాడు పత్రికలు తరుపు ఎనిమిదో, రాయ్మి దో మెడాలికి ఉంటుందని, మార్క్సిస్టుపార్టీ అంతగా చేసుకున్నదని తెలుస్తూంది. ముప్పేళ్ళు ఆర్. యస్. పి. ఉద్యమంలోనూ, కడిపోయినవారిని తిరిగి తెచ్చేలేదు. కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలో కలవనంటేనూ ఎందుకైనా మంచిదనుకో ఎమిటో. తన ప్రకటనల్లో పడిపోవడానికి ఆధ్యక్షత ప్రధానాయం చెందనే పెద్ద రోషాన్ని ప్రకటిస్తుందనుకోవటంలో మార్క్సిస్టుపార్టీ ఎంత పొరపాటుపడ్డారో ఆలోచించుకోవడానికి అంత పొరపాటుపడ్డారు. నంబూద్రిపాద్ తన రాజీనామాను నమ్మినందుకాని ప్రభుత్వ భవనానికి నడిచిన లాంఛనపూర్వక పాదయాత్రను ప్రజాస్వామిక సంఘటన యొక్క విధ్వంసానికి నిరసనగా నిరసనగా నిరశన దీక్షకు కొనసాగిస్తున్నారు.

డైరీ నెం. 3613 కె. బాషామొహిద్దీన్ ఎవరికీ వెళ్ళలేదని అతిక్రమంగా కొట్టి, వంటమీద బట్టలుకూడా లేకుండాచేసి, అడ్డ బేడీలువేసి సింగిల్ లాకప్‌లో పెట్టారు. ఇతను కూడా మూడురోజులుగా నిరశన దీక్ష కొనసాగిస్తున్నాడు.

గుంజే సుందరయ్య అనే ఉద్యోగి ఉద్యోగం (నెం. 5424) డైరీ మైనర్ బాధ్యతలు ఉండి ఉంటుకు వెళ్ళనందుకు ఇతనూ 200 దెబ్బలు కొట్టారు.

ఈ విధంగా జైలు అధికారులు డైరీలను హింసిస్తూ, వారికి కనీస వైద్య సదుపాయం కూడా కలుగచేయటం లేదు.

ఛీఫ్ వార్డరు గురవయ్య, జైలు యూనిఫారంలో కాకుండా ప్రైవేటు ఉద్యోగుల నమ్మి విషయాలలో కూడా అనుసరిస్తూనే మంత్రి తోమే ఉన్నారు.

రాజమండ్రి సెంట్రల్ జైల్లో దుర్భర పరిస్థితి: ఖైదీల నిరాహార వ్రతం

రాజమండ్రి అక్టోబరు 31

రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారులు ఖైదీలపట్ల అతి నిరంకుశంగా వ్యవహరిస్తూ వారిపై అతి క్రౌర్యంగా ప్రవర్తించడం. బేడీలు వేయడం, వార్డరుపైనలేసు, సింగిల్ లాకప్‌లో నిర్బంధించి అధికారుల గురి చేస్తూన్నట్లు తెలియచేస్తోంది.

ప్రసాద్ అనే (8122 నెంబరు) ఖైదీని చాల కాలంగా వార్డరుల్లో సింగిల్ లాకప్‌లో పెట్టి అనేక దారుణ గురిచేస్తున్నారు. అందుకే వంటకొనుటకు వెళ్ళగా, కట్టుకొనుటకు, దుప్పటికాని యివ్వనందా రాత్రింబవళ్లు బేడీలు వేసి వుంచుతున్నారు. పక్కబట్టలు యివ్వమని అడిగితే బైటకు అధికారులు ఏవరీతంగా కొట్టారు. ఈ ఖైదీ యీ నెల 23వ తేదీ నాటికి వారు రోజుగా అధికారుల వికృతత్వానికి నిరసనగా నిరశన వ్రతం చేస్తున్నట్లు తెలియచేస్తున్నారు.

మరొక ఖైదీ పేర్ యూనస్ నెం. 8162 (పొందూరి తెందిన మహమ్మదీయుడు) కి క్వారంటీన్‌లో అడ్డబేడీలు, కటువుగేలువేసి రాత్రింబవళ్ళు సింగిల్ లాకప్‌లో పెట్టి హింసిస్తున్నారు ఎలిక్షిలాకాళ్ళకు బట్టలూనికప్పు కోవడానికి దుప్పటికాని యివ్వలేదు. ఈ ఖైదీకూడా 23 వ తేదీనాటికి 6 రోజులుగా నిరశనదీక్ష కొనసాగిస్తున్నారు.

ఖైదీ నెం. 3613 కె. బాషామొహిద్దీన్ ఎవరికీ వెళ్ళలేదని అతిక్రమంగా కొట్టి, వంటమీద బట్టలుకూడా లేకుండాచేసి, అడ్డ బేడీలువేసి సింగిల్ లాకప్‌లో పెట్టారు. ఇతను కూడా మూడురోజులుగా నిరశన దీక్ష కొనసాగిస్తున్నాడు.

సమ్మె కాలాన్ని సెలవుగా పరిగణించాలి

హైవేస్ ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాదు, అక్టోబరు 30

హైవేస్ ఉద్యోగుల సమ్మె కాలాన్ని యస్. టి. వారు సమ్మె సమయంలో చేసిన నట్లుగా పరిగణించాలని యిచ్చే సెలవుగా గాని, లేక ప్రత్యేక సెలవుగానైనా పరిగణించాలని ప్రదేశ్ హైవేస్ (రోడ్లు, భవనాలు) ఎంప్లాయీస్ యూనియన్ వరంగల్ ప్రాంతీయ సర్వసభ్య సమావేశం డిమాండ్ చేసింది

అందరు జాతీయ పర్యవేక్షకుడు కార్యకర్తలు సార్వజనీనంగా త్వరలో చేపట్టాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశం ఈ నెల 26 వ తేదీన జరిగింది.

శ్రీ సిలువేరు పి. లక్ష్మీదాసు, యం. కె. స్వామి అధ్యక్షులు ప్రతినిధివర్గంగా వెళ్ళి మంత్రిని కలుసుకున్నారు సమ్మెరోజుల్లోనూ తెలంగాణా ఎన్. జి. ఓ. ల విషయంలో అనుసరించిన పద్ధతిని హైవేస్ ఉద్యోగుల సమ్మె విషయంలో కూడా అనుసరిస్తానని మంత్రి తోమే హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయ వాయకుల పర్యటన కార్యక్రమం

విశాఖజిల్లాలో నవంబరు 4, 5, 6 తేదీలలో శ్రీయుతులు చేబ్రోలు లక్ష్మణరావు, మాచుపల్లి లక్ష్మణమ్మ, వి. వి. సుబ్బయ్య, జయంతి రామలక్ష్మణమూర్తి, జి. వి. రమణయ్య పర్యటిస్తారు.

గుంటూరుజిల్లాలో నవంబరు 2, 3, 4 తేదీలలో, కృష్ణాజిల్లాలో నవంబరు 5, 6, 7 తేదీలలో శ్రీయుతులు పి. శ్రీరామమూర్తి, పిల్లా సుబ్బారావు, వి. వి. రామకృష్ణయ్య, సి. ఆదినారాయణ, ఎం. గిరిధరరావు, పర్యటిస్తారు.

గుంటూరు జిల్లా ప్రాథమిక ఉపాధ్యాయ ఫెడరేషన్ (రిజి) విస్తృత సమావేశం

గుంటూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజి) కార్యవర్గ విస్తృత సమావేశం ఈ నెల 26 వ తేదీన గుంటూరు

పావిడెంటు ఫండ్ సౌకర్యం లేని గుంటూరు మునిసిపల్ టీచర్లు

గుంటూరు, అక్టోబరు 30

గుంటూరు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండు అకౌంటులేనివారు ప్రవేశం కొరకు దరఖాస్తులు పెట్టుకొన్నారు.

వారికి నెంబర్లు యిచ్చి, జీతాలనుండి మినహాయించుకోవలసిందిగా మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించి రెండు మాసాలయింది. కాని, యింతవరకూ, మున్సిపల్ అధికార్లు ఆ ఉపాధ్యాయులకు నెంబర్లు సంపూర్ణలేదు. వారి జీతాలనుండి ప్రావిడెంటు ఫండు మినహాయించనూలేదు.

ఈ విషయమై ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజి) కార్యకర్తలు అనేక సార్లు మున్సిపల్ అధికారులను కలుసుకొని విజ్ఞప్తి చేసినా వట్టి సమాధానాలతో కాలం గడుపుతున్నారు.

కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం

ఆదిలాబాద్, అక్టోబరు 31

ఆదిలాబాద్‌లో ఈనెల 22వ తేదీ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పీలం రాజేశ్వరరెడ్డి బంజరు పోరాట కార్యక్రమాన్ని రాజకీయ రిపోర్టు ఇచ్చారు.

తర్వాత, పరిషద్దీర్, సిద్ధి, కస్తూరాపరిస్థితి, దాసశంకరరావు ప్రసంగించారు.

29 అక్టోబరు 1969)

సంగారెడ్డిలో వ్యవసాయ కార్మికులపై లాఠీఛార్జి

తణుకు, గుంటూరు, , బందరు తదితరచోట్ల ప్రదర్శనలు

హైదరాబాద్, అక్టోబరు 30

మెదక్ జిల్లా సంగారెడ్డిలో కలెక్టరు కార్యాలయం ఎదుట పికెటింగ్ జరుపుతున్న 200 మంది వ్యవసాయ కార్మికులపై నేడు పోలీసులు తీవ్రంగా లాఠీఛార్జి జరిపారు. ఫలితంగా పలువురు గాయపడ్డారు.

పికెటింగ్ జరుపుతున్న వ్యవసాయ కార్మికులపై లాఠీఛార్జి జరపవలసినంగా జిల్లా కలెక్టరు ప్రొబేషనరీ అసిస్టెంట్ పోలీసు ఇన్‌స్పెక్టరుకు సంకేతం యిచ్చారు.

అనంతరాజు, ఎస్. అయ్యమ్మ, పెట్టుగడ్డ సంగం, సదాశివ పేట గ్రామాల నుండి ఈ వ్యవసాయ కార్మికులు వచ్చారు. ఈ దళానికి శ్రీయుతులు ఎం. మల్లన్న, ఎస్. లక్ష్మయ్య, వి. అనంతయ్య, కె. మల్లయ్య నాయకత్వం వహించారు.

నిన్న కూడా సత్యాగ్రహులపై లాఠీఛార్జి జరిపారు.

దళనాయకులు కలెక్టరును మెమోరాండం సమర్పించారు. బందరు భూములకు సంబంధించి గ్రామ పనేట్ ఇన్స్పెక్టరు నుండి రికార్డులు ఇంకా తనకు అందలేవని కలెక్టరు చెప్పారు. అందుకొరకు తాను ఉత్తర్వు చేస్తున్నానని, సమయము 10 తనుకని ఆ విషయాన్ని పరిశీలిస్తానని తెలిపారు.

తణుకులో 1000 మంది సత్యాగ్రహం

వళ్ళను గోదావరిజిల్లా తణుకులో వెయ్యిమంది విద్యుచ్ఛేదం ఇండస్ట్రియలిస్టు "పట్టాలివ్వాలని కోరుతూ ఆహసిల్‌దారు కార్యాలయముందు నేడు సత్యాగ్రహం జరిపారు.

తాలూకాలోని 35 గ్రామాలకు చెందిన వ్యవసాయ కార్మికులు 12 గంటలకు ప్రమాణగా బయలుదేరి "కమ్యూనిస్టువాస్ట్ జిందాబాద్, వ్యవసాయ కార్మికసంఘం జిందాబాద్, ఇండస్ట్రియలిస్టుకు, బంజరు భూములను పట్టాలివ్వాలి" అని నినదించారు.

తదుపరి కమ్యూనిస్టు నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఆహసిల్‌దారును కలుసుకొని ఇండస్ట్రియలిస్టు పరిస్థితిని వివరించారు.

ప్రతి గ్రామంలోని ఇండస్ట్రియలిస్టు సమస్యను గ్రామస్థులలో చర్చించి పట్టాలకు ప్రపోజల్స్ పంపవలసినదిగా ఆహసిల్‌దారు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు రాశారు. అన్ని గ్రామాలలోని సమస్యలను పరిశీలించి పట్టాలు ఇస్తామని చెప్పారు. పింగళూరు పురం కరణం ఆ సమయానికి తాలూకా ఆఫీసులోనే ఆయనతో ప్రపోజల్స్ వ్రాయించి ఆ గ్రామస్థులకు అక్కడికక్కడే పట్టాలు ఇచ్చారు.

నాయంత్రం 6 గంటలకు జరిగిన బహిరంగసభకు శ్రీ అయినంపూడి రామకృష్ణ అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు మూతితిరాజు సుబ్బారావు, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పంతా సత్యనారాయణ ప్రసంగించారు.

సుంటూరులో 500 మందితో ప్రదర్శన

గుంటూరులో తాలూకా వ్యవసాయ కార్మికసంఘం, కమ్యూనిస్టుపార్టీ సంయుక్తగా కలసి బంజరుభూముల పునర్విభజన జరపడమే ఈరోజు ఉదయం 12.30 గంటలకు కలెక్టరు దగ్గర ధర్నా చేసి మెమోరాండాన్ని సమర్పించారు.

అనంతరం తాలూకాఫీసు ఎదుట ప్రదర్శనలు జరుపుతూ తమ కోర్కెలను తెలియజేశారు.

ఈ ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పల్లా సుబ్బారావు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, తాలూకా కైకు సంఘాధ్యక్షులు శ్రీ కాసిరెడ్డి పట్టాభిరామారావు నాయకత్వం వహించారు.

పూర్తి భూమిలేని కూలీలు, పేద రైతులు, కౌలుదారులు, ఎస్.సి., ఎస్.టి. కులాలవారు, కంచర్ల, కొప్పురావూరు, పెదకాకాని, పెదపలకలూరు, తక్కెళ్ళపాడు, పుల్లూరు, పమిడిపాడు, ముగ్గురు అనే గ్రామాలకుంటి పేద్రజల వ్యవసాయ కార్మికులు గుమిగూడి వచ్చారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, తాలూకా కైకు సంఘాధ్యక్షులు శ్రీ కాసిరెడ్డి పట్టాభిరామారావు నాయకత్వం వహించారు.

పేర్లదారిపాలెం వద్ద 300 మంది అరెస్టు

అనుమతిలేకుండా ఆక్రమణ సందర్భంగా

చీరాల, అక్టోబరు 30

గుంటూరుజిల్లా పేర్లదారిపాలెం మండలం తాలూకా 500 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించుకోవడం ఆ ప్రాంతంలోని రైతులు 300 మంది నేడు చేపట్టారు. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

ఉప్పుగూడెం, పేర్లదారిపాలెం, బాపనపాలెం, కర్లపాలెం, పిడుదుపాలెం, పేరేపాలెం గ్రామాలకు చెందిన పేదలు ఇటీవల తమ పశువులతో గడ్డి కోసుకోవడానికి ఆ అటవీ భూమిలోకి వెళ్ళారు. అక్కడ అటవీ అధికారులు వారిని అడ్డగించి, ఆ భూమి ప్రభుత్వానిదని, అందులోకి రాకూడదని హెచ్చరించారు. అయినప్పటికీ వారు ఆ భూమిని ఆక్రమించుకుని సాగు చేయడానికి పూనుకున్నారు. ఆ సమాచారం తెలుసుకొని పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి 300 మంది రైతులను అరెస్టు చేశారు.

సంగం పేట తాలూకా ఆఫీసు ఎదుట సత్యాగ్రహం

కొత్తపేట, అక్టోబరు 31

తూర్పుగోదావరిజిల్లా, కొత్తపేటతాలూకా అగ్రహారపు ఆక్రమణలో వున్న పత్యాగ్రహులు 61 మంది తాలూకా కార్యాలయం ఎదుట నేడు 27 వ రోజుకు చేరారు.

వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీ వి. మోహనరావు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ సాదాల నరసింహమూర్తి, ఉద్యమ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నిడదవోలు సత్యనారాయణ, తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ దొమ్మేటి సత్యనారాయణ నాయకత్వం వహించారు.

25 సంవత్సరాలుగా 92 ఎకరాల బంజరు భూమిని ఆక్రమించుకొని వున్న 180 కుటుంబాలకు చెందిన 60 మంది (మహిళలతోసహా) సత్యాగ్రహులు సత్యాగ్రహం ఈనెల 30 వ తేదీన కొత్తపేట తాలూకా కార్యాలయం ముందు పికెటింగ్ జరిగింది.

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కె. విన్నపీరాస్వామి, కార్యదర్శి శ్రీ వి. మోహనరావు, శ్రీయుతులు పసిరెడ్డి అప్పారావు, కొమ్మూరి వీరన్న, ఇనుము పట్టాభి నాయకత్వం వహించారు.

తర్వాత నాయకులు తహశీల్దారుకు మెమోరాండం సమర్పించారు.

నరిసిల్లలో 250 మంది సత్యాగ్రహం

ఇండ్లు పట్టాలు కోరుతూ నరిసిల్ల తహశీలాదారు కార్యాలయం ముందు ఈ నెల 30 న 250 మంది ఊరేగింపుతో వచ్చి సత్యాగ్రహం చేశారు.

ఊరేగింపును వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ కె. నరసయ్య నాయకత్వం వహించారు.

ఈ సత్యాగ్రహాలు గూడెం కొండాపూర్, ఆవునూరు, బాకారం, బొమ్మాపూర్ గ్రామాలకు చెందినవారు.

తర్వాత సత్యాగ్రహులు నుద్దేశించి శ్రీయుతులు వి. ఎల్లారెడ్డి, కె. నరసయ్య మాట్లాడుతూ పేదలకు పట్టాలిచ్చేవరకు యీ ఉద్యమాన్ని కొనసాగించాలన్నారు.

బందరులో వాలంటరోజు సత్యాగ్రహం

బందరులో నేడు వాలంటరోజు కాలూకా ఆఫీసు ముందు సత్యాగ్రహం జరిగి సి. 70 మంది పాల్గొన్నారు. పైలట్, ప్రెస్ వర్కర్స్ కుటుంబాల వారు మాత్రమే పాల్గొన్నారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వాసుర్తి సుబ్బారావు, నగర కార్యదర్శి శ్రీ టి. ఛైతన్యపతిరావు, ముప్పిన పల్లి కౌన్సిలర్ శ్రీ గోపాల నరసింహారావు, యువ జనసంఘనాయకులు వి. వాల్మీకిరావు, సత్యార్థి నాయకులు పి. సుబ్బారావు నాయకత్వాన తాలూకా వార్డుఆఫీసు నుండి ప్రదర్శన జరిగింది.

ఇండస్ట్రియలిస్టు, బంజరు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఆహసిల్‌దారుకు మెమోరాండం సమర్పించారు. తాను చేయగలిగింది చేస్తానని ఆహసిల్‌దారు హామీ ఇచ్చారు.

మహబూబాబాద్‌లో 400 మంది సత్యాగ్రహం

400 మందితో కూడిన నిర్భంధ కవాతు నేడు మహబూబాబాద్ తహశీల్ కార్యాలయం ముందు సత్యాగ్రహం జరిపారు. పోలీసులు అరెస్టు చేశారు.

ఇండస్ట్రియలిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, తాలూకా కైకు సంఘాధ్యక్షులు శ్రీ కాసిరెడ్డి పట్టాభిరామారావు నాయకత్వం వహించారు. 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పేర్లదారిపాలెం వద్ద 300 మంది అరెస్టు

అనుమతిలేకుండా ఆక్రమణ సందర్భంగా

చీరాల, అక్టోబరు 30

గుంటూరుజిల్లా పేర్లదారిపాలెం మండలం తాలూకా 500 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించుకోవడం ఆ ప్రాంతంలోని రైతులు 300 మంది నేడు చేపట్టారు. వారిని పోలీసులు అరెస్టు చేశారు.

ఉప్పుగూడెం, పేర్లదారిపాలెం, బాపనపాలెం, కర్లపాలెం, పిడుదుపాలెం, పేరేపాలెం గ్రామాలకు చెందిన పేదలు ఇటీవల తమ పశువులతో గడ్డి కోసుకోవడానికి ఆ అటవీ భూమిలోకి వెళ్ళారు. అక్కడ అటవీ అధికారులు వారిని అడ్డగించి, ఆ భూమి ప్రభుత్వానిదని, అందులోకి రాకూడదని హెచ్చరించారు. అయినప్పటికీ వారు ఆ భూమిని ఆక్రమించుకుని సాగు చేయడానికి పూనుకున్నారు. ఆ సమాచారం తెలుసుకొని పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఆధ్వర్యంలో పోలీసులు వచ్చి 300 మంది రైతులను అరెస్టు చేశారు.

ఐదుగురు పుండే గదిలో 47 మంది నిర్బంధం

నర్సరావుపేట సబ్‌జైలు దుస్థితి

నర్సరావుపేట, అక్టోబరు 30

నర్సరావుపేట తాలూకా కొప్పరం గ్రామ హరిజన బంజరు ఆక్రమణ దాన్లు 47 మందిని నేటినుండి 15 రోజులపాటు యిక్కడ సబ్ జైలులో రిమాండ్ చేశారు.

ఈ సమాచారం తాలూకా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ ఏపోలు నాయకత్వం వహించారు.

ఈ 47 మందిని గారి. వెంకటయ్య రాసి గదిలో వుంచారు. ఇది మామూలుగా బస్తాలు వుంచవలసిన గది. దానిలో లాంతరు, ఫ్లీట్లు, గ్లాసులు మాత్రం లేకుండా దైనందిన పరిస్థితి అధ్వాన్నంగా వున్నది.

ఈ పరిస్థితిని సబ్‌జైలు సూపరింటెండెంటు నివరించగా ఇంటెర్వ్యూలో కేటాయించు లేందున తానేమీ చేయలేనని చెప్పాడు.

బంజరు ఆక్రమణోద్యమం సందర్భంగా అరెస్టు అయిన వారినందరినీ రాజకీయ ఖైదీలుగా చూడాలని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పరిస్థితిని దక్కదిద్దాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కోరుతున్నది.

చక్కెర ఫ్యాక్టరీల జాతీయీకరణకు డిమాండ్

హింద్ మజ్దూర్ సభ తీర్మానం

బొంబాయి, అక్టోబరు 30

పెట్టుబడిదారులు చేతులలో నలిగి పోతున్న పనిచేసే ఫ్యాక్టరీలను ప్రభుత్వం స్వాధీనపరచుకుని, కార్మికులకు, రైతులకు ప్రతిఫలం ఆశజూపుతూ ఉద్యోగం చేయాలని హింద్ మజ్దూర్ సభ తమ 15 వ సమావేశాలలో కోరింది.

సంవత్సరం ఫ్యాక్టరీలు సంతృప్తికరంగా నడిపేయాలంటే ఎటువంటి వ్యవహారాల్లో కార్మికులకు స్థానం ఉండటం ఎంతో అవసరమని తమ తీర్మానంలో పేర్కొంది.

జాతీయ స్థాయిలో కార్మికులకు మధ్య వైమనస్యాలు తొలగటానికి ఎలా సంవత్సరాల వ్యాక్టరీకి ఒకే ఒక గ్రేడ్ యూనియనను గుర్తించాలని డిమాండ్ చేసింది.

ప్రధాని సస్పెన్షన్?

(1 వ పేజీ తరువాయి)

సభ్యత్వంనుండి తొలగించాలని సిండికేట్ నిర్ణయించిందన్న వార్తను కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ నాథ్ ఆలీ నిరాకరించారు. ఆ వార్తలో సత్యంలేదని, అటువంటి చర్య నిర్ణయించబడలేదని చెప్పారు.

ఒక వైపు సిండికేట్ సమావేశం జరుగుతుంటగా నేడో మిత్ర ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి రాష్ట్రపతి శ్రీయుతుడు వి. వి. గిరి, జగజీవన్‌రాం, కన్వర్ లాల్ అహ్మద్ డి. సి. మిశ్రాలతో సమాలోచనలు జరిపారు.

నిజలింగప్ప ఆరోపణ

న్యూఢిల్లీ, అక్టోబరు 30

రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో కాంగ్రెసు సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించారు. ఓట్లు వేయించే నిమిత్తం మత సంస్థల్ని కూడ ఉపయోగించుకున్నారని ప్రధాన మంత్రిని బహిరంగంగా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడు నందించారు.

అహమ్మదాబాద్. మత సంస్థలను నిరాకరించడానికి, వ్యక్తుల జాతీయతకు విరుద్ధంగా చేయడానికి కాంగ్రెస్ సంస్థ ఎంతో కృషి తీసుకోలేదని ఆయనన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప తెలిపారు.

పైపరంగా ఆయన్ను పార్టీ మీటింగు కెందుకు పిలవలేదు? సమస్యలు ప్రతిపాదించడంలో ఆయనకు ఆహ్వానం లేదు. ఇప్పుడైనా పరిస్థితి మారగలదా? అని ఆయన ప్రశ్నించారు. ఆయన ప్రత్యేకంగా ఏమీ చేయలేదు.

ఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పను కలుసుకొని, యువజనులకు సభ్యత్వం ఇవ్వడానికి ఎన్నికలు జరపవలసిన అవసరాలను ఎత్తిచిపారని పత్రికా విలేకరులతో సుధాకరిమా తెల్పారు. రాష్ట్రపతి ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో ఎ. ఐ. సి. సి సభ్యులు గత్యంతరమేమీ లేక ముప్పుమంత్రిని కోరారు.

పంటల భీమా పథకంపై శ్రీ సింధే వివరణ

మద్రాసు, అక్టోబరు 30

రాష్ట్రాలు పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగా చట్టాన్ని చేయవలసిన అవసరాన్ని, పాత్ర రాష్ట్రాలను సంప్రతించి తగు సూచనలను ఎరిగించవలసిన పథకాన్ని ఆమోదించడానికి ఆలస్యం అవుతుందని కేంద్ర మంత్రి శ్రీ ఎం. ఎస్. సింధే వివరించారు.

ఆదివారం ఇక్కడ జరిగిన ప్రభుత్వ రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు.

పంటల భీమా పథకం అమలు పరచడంలో రాష్ట్రాలు సహకరించి దీనిలోని లోపాలను సవరించి, పథకాన్ని అమలు చేయడానికి సహకరించవలసిందిగా ఆయన తెలియజేశారు.

ఆంధ్ర రాష్ట్రం ఆరువేల ఎకరాల పత్తి పంటకు పథకాన్ని అమలు పరచడానికి ఆయన ఆంధ్ర ప్రభుత్వానికి తెలియజేశారు.

ఆంధ్ర రాష్ట్రం పత్తి పంటకు పథకాన్ని అమలు పరచడానికి ఆయన ఆంధ్ర ప్రభుత్వానికి తెలియజేశారు.

ఆంధ్ర రాష్ట్రం పత్తి పంటకు పథకాన్ని అమలు పరచడానికి ఆయన ఆంధ్ర ప్రభుత్వానికి తెలియజేశారు.

స్టాయుంపై గెలవనేకు నెబుల్ బహుమతి

స్టాక్‌హోమ్, అక్టోబరు 31

ఫిజిక్స్‌లో 1961 నోబెల్ బహుమతిని రాబర్ట్ హాఫ్‌స్టాడ్టర్ (అమెరికా) మరియు రుడాల్ఫ్ ఎల్. మోస్బౌర్ (పశ్చిమ జర్మనీ) లకు యివ్వడమైనది.

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందేశం

మాస్కో 2.10.69

కామ్రేడ్ వేములపల్లి శ్రీకృష్ణగారికి

నమస్కారములు మా అభినందనలు

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ సందర్భంలో "విశాలాంధ్ర" ఆఫీసులోనూ, ప్రెస్ ఆఫీసులలోనూ పని చేస్తున్న వారందరికీ నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు అందజేయండి.

శ్రీశ్లోనా జ్జేనిత్

రష్యా విదేశ భాషా ప్రచురణ సంస్థ 'ప్రగతి' తెలుగు విభాగ అధిపతి కొంతకాలం క్రితం ఆంధ్ర దేశాన్ని పర్యటించిన స్వెత్లానా జ్జేనిత్ విశాలాంధ్ర ప్రధాన సంపాదకులకు స్వదస్తూరితో పంపిన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందేశం.

సినీతార రాజసులోచన కాలికి ఫ్రాక్చర్

రాజమండ్రి, అక్టోబరు 30

ప్రఖ్యాత సినీతార, కూచిపూడి, భరతనాట్య నర్తకి శ్రీమతి రాజసులోచన గత రాత్రి ఇక్కడకి అడుగు ఎత్తునుండి పడి పైనుంచి క్రింద పడిన పరిణామం ఒకకాలికి ఫ్రాక్చర్ అయింది.

నేడే నవరాత్రి ఉత్సవం సందర్భంగా 20 వేల మంది ప్రజల సమక్షంలో స్టేజిపై రాజసులోచన తన బృందంతో నృత్యం చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

క్రీడా రంగం

ఆస్ట్రేలియా చేతి వికెట్ నష్టానికి 135 పరుగులు

పూనా, అక్టోబరు 31

ఇక్కడ ఆస్ట్రేలియా, పశ్చిమ మండలం మధ్య జరుగుతున్న క్రికెట్ పోటీలో మొదటిరోజున ఒకటి నష్టానికి 135 పరుగులు చేసింది.

ఆస్ట్రేలియా కెప్టెన్ లారీ టాన్ గెల్చి బ్యాటింగ్ చేశారు. స్టాక్‌పోల్, లారీ బ్యాటింగు ప్రారంభించారు. చాల జాగ్రత్తగా ఆడి ఇద్దరూ కలిసి 64 పరుగులు సాధించారు. జట్టును ముప్పయి ఈరోజు ఫీల్డింగు బాగా చేసింది. స్టాక్‌పోల్ సాధించిన 33 పరుగులలో 6 బౌండరీలు వున్నాయి.

పశ్చిమ మండలం జట్టు బోర్డే, వాడేకర్, ఇంజనీరింగు, పర్కోయి, నాగదేవ్, పటౌడీ, మూర్తి, పోల్కర్, అకర్‌పాయి, పెర్సాయిస్, ఉపదు దోషి.

ఆస్ట్రేలియా జట్టు తరపున కాలర్, వార్నర్, మెరిడీత్, టీక్, రేమండ్, స్టాక్‌పోల్, కరోల్, స్రీవన్, మాలెట్, టీయర్.

మొదటి రెండు టెస్టులకు పటౌడీ నాయకత్వం

బొంబాయి, అక్టోబరు 30

ఆస్ట్రేలియాతో జరిగే క్రికెట్ జట్టుకు ఆఖరి నిమిషంలో నాయకత్వం వహించడానికి మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ నిరాకరించడం వల్ల, ఆయన మరుసటి టెస్టులకు కూడా నాయకత్వం వహించడానికి నిరాకరించడం వల్ల, ఆయన స్థానంలో ఎ. ఐ. సి. సి సభ్యులు గత్యంతరమేమీ లేక ముప్పుమంత్రిని కోరారు.

ఆస్ట్రేలియాతో ఆడే భారత క్రికెట్ జట్టుకు ఆఖరి నిమిషంలో నాయకత్వం వహించడానికి నిరాకరించిన పటౌడీ ఆ జట్టు మరుసటి టెస్టులకు కూడా నాయకత్వం వహిస్తాడని, అయితే మూడు టెస్టులకు కెప్టెన్‌ను అప్పుడు నిర్ణయించే వీలు లేదని క్రికెట్ కంట్రోలు బోర్డు పేర్కొంటుంది.

1961 లో వెస్టిండీస్ జట్టు మన దేశంలో పర్యటిస్తున్న సమయంలో మన జట్టుకు నాయకత్వం వహిస్తున్న మన కంట్రాక్టరుకు దెబ్బ తగలడంతో అకస్మాత్తుగా ఆయనకు బదులుగా పటౌడీ నాయకత్వం వహించాల్సి వచ్చింది.

ఆ సమయంలో వారం జట్టు నాయకత్వం వహించిన పటౌడీ ముప్పుమంత్రి కోరిక మేరకు కొనసాగించారు. ఆ సమయంలో ఆయన 21 సంవత్సరాలే.

మూడో టెస్టులో ఆయనకు 21 పరుగులు చేశారు. ఆయన ఇంగ్లాండ్‌తో 11 టెస్టులు, ఆస్ట్రేలియాతో 6 టెస్టులు, వెస్ట్ ఇండీస్‌తో ఆడి రెండు మ్యాచులలోనే ఆయన టెస్టులు ఆడారు. 28 టెస్టులలో కెప్టెన్‌గా ఆడారు.

ఆయన 2 సెంచరీలతో 12 000 పరుగులు చేశారు. టెస్టులలో సాధించిన 2 442 పరుగులలోనూ వీటిలో వున్నాయి. ఇంగ్లాండ్‌తో ఆడినప్పుడు చేసిన 121 పరుగులలోనూ వున్నాయి. ఎటేలో ఆయన సెంచరీలు. 12 అర్ధ సెంచరీలు వున్నాయి. 1961 లో వెస్టిండీస్ ఇంగ్లాండుతో ఆడినప్పుడు చేసిన 238 పరుగులు అతని అత్యధికస్కోరు.

ఇక్కడ క్రికెట్ అంటే 27 సంవత్సరాలు. కెప్టెన్ పదవి చేపట్టిన సందర్భంలో అన్నారు. అప్పటికి పట్టుదలతో అతడు ఆడి సమయం 1961 లో ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లోనూ రెండవ సారి సాధించాడు.

నవాబ్ ఎవ్ పటౌడీ వయస్సు 28 సంవత్సరాలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వక్లోకవర్క్స్ డిపార్టుమెంటు (గజెటెడ్ అధికారుల శాఖ)

గ్రామ్ - "సూపర్‌వీజ్" ఫోన్ నెం. 257 ఏలూరు

రివైజుడు చిట్ టెండరు నోటీసు నెం. 14/69-70

తేదీ 3-10-69 నాడు సవరణ

టెండర్లు తీసుకొనే తేదీ ఈ దిగువ తమలపరచిన రీతిగా సవరించబడ్డదని.

1. పని వివరము: గోదావరిపై రాజమండ్రి వద్ద నిర్మించబడుతున్న సంయుక్త వంతెనకొరకు వుపయోగపడ్డ రాజమండ్రివైపు అప్రోచ్ రోడ్డు నిర్మాణము.
2. టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తు చేయుటకు ఆఖరు తేదీ } 11-11-1969
3. టెండరు షెడ్యూళ్ళు యిచ్చు తేదీలు } 15-11-1969 నుండి 22-11-1969 వరకు
4. టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేదీ } 17-12-1969 తేదీ సాయంత్రము 3.00 గంటలవరకు
5. ఇతర కండిషన్లలో మార్పులేదు.

(సం.) వి. ఎతిరాజులు,
సూపరింటెండింగు యింజనీరు.
వి. దస్క్రు. డి. (అర్. అండ్ బి.)
ఏలూరు వర్కిల్, ఏలూరు.2. ది 22-10-1969

వెలివెన్ను గ్రామ పంచాయతి

సీల్డు టెండరు

తణుకు తాలూకా వేలివెన్ను గ్రామ పంచాయతీలో ఈ దిగువ చూపబడిన పనులు చేయుటకు సీలు టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండర్లు ది. 11.11.69 మధ్యాహ్నం 4 గంటలకు తీసుకొనబడును. మరియు అదే రోజున 4.30 గ. లకు సదరు టెండర్లు కన్సిడర్ చేసి సమక్షంలో తెరవబడును. మిగిలిన వివరములు ఈ పంచాయతీ ఆఫీసు పని చేయు వేళలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని యొక్క వివరము	ఎస్టిమేటు విలువ	దరావతు
1.	పంచాయతీ ఆఫీసు బిల్డింగు నిర్మాణము	రు. 20 000/-	రు 1 000/-
2.	కుంచపర్రు మోను కొబ్బరియొక్కలు . 100 Nos		రు. 50/-
3	లైబ్రరీ పుస్తకములు (సోకల్ లైబ్రరీ అథారిటీస్ వారిచే ఆమోదించిన పుస్తకములు	రు. 500/-	

వేలివెన్ను
29-10-69

(సం.) కె. లక్ష్మీపతిరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

గుర్తుంచుకోండి. మంచి వస్తువులు తర ఎక్కువ.

Edison

ఎలక్ట్రికల్ అప్లయిన్సెస్ దీర్ఘకాలం నమ్మకంగా పని చేయునవి.

MAHAJAN ELECTRIC TRADING CO.

సోల్ రిప్రజంటేటివ్లు: ఆనంద్ ఏజెన్సీస్,
బి. 1/29 పట్టాభిపురం, గుంటూరు-1



బియస్‌సి చెప్పులు, కాండల్సు మీకు బాగా నచ్చుతాయి. నడుస్తుంటే తొడుక్కున్నట్టే వుండదు. మీజనకు తగిన ముచ్చటైన స్టయిల్సు. తొడుక్కోగానే ఇట్టే తెల్సిపోతుంది. ఆ చేతలోని నడుపాయం, ఆ రకాలు, స్టయిల్సు చూసి మీరు మురిసిపోతారు. మీకు నచ్చిన వాటిని ఖుషీగా ఎంచుకుంటారు.

తయారు చేయువారు:
బాబా మూ కం. ప్రై. లిమిటెడ్.

లెబనాన్‌లో తిరిగి ఘర్షణలు

పలు ప్రాంతాల్లో గెరిల్లా దాడులు

బీరూట్, అక్టోబరు 30

లెబనాన్ సైన్యాలు, అరబ్ గెరిల్లాలు మళ్ళీ నేడు తిరిగి పోరాడ ప్రారంభించింది.

లెబనాన్‌లోని కీలక ప్రాంతమైన రాజధానిని స్వాధీనం చేసుకునేందుకు గెరిల్లాలు విఫలయత్నం చేశారు.

ఈ ప్రాంతంలో దాదాపు 3000 మంది గెరిల్లాలు ఘటనాని లెబనాన్ సైనికాధికారులు అంచనా వేశారు.

రాజధాని పట్టణం గెరిల్లాలను సామాగ్రిని సరఫరాచేసే అతి కీలకమైన దారిలో వుంది.

రాజధాని గత మూడురోజులుగా గెరిల్లాలు రాకెట్లలోనూ మోర్టార్లలోనూ దాడులు జరుపుతున్నారు.

లెబనాన్ సంక్షోభం పరిష్కారానికై లెబనాన్ నాయకులు కైరో నాయకత్వాన జరుగుతున్న చర్చలు ఇంకా ముగియలేదు.

రాజధానిలో నేడు జరిగిన పోరాటంలో అయిదుగురు సైనికులు ఎనిమిదిమంది మరో అయిదుగురు గెరిల్లాలు పట్టుబడిపోయారని ప్రభుత్వం ప్రకటించింది.

ఏతో అనే మరో గ్రామం పైకూడా గెరిల్లాలు దాడిచేశారు.

కల్యాణ్ విమానాశ్రయంపై మోర్టార్లతోను రాకెట్లతోనూ గెరిల్లాలు నేడు దాడి జరిపారని లెబనాన్ ప్రభుత్వం విడుదల చేసిన ఒక ప్రకటనలో వుంది.

కుప్పం కళాశాల ప్రారంభోత్సవ సందర్భంగా కళాశాల ప్రధాన పోషకులు శ్రీ వేణుగోపాల్‌తో పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ టి. రామస్వామి

కుప్పంవద్ద కళాశాల ప్రారంభం

శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డికి ఘనమైన వీడ్కోలు

మద్రాసు, అక్టోబరు 28

కుప్పం వద్ద యమ్. యస్. సి జూనియర్ కళాశాలను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

కళాశాల ప్రధాన పోషకులయిన శ్రీ వి. వేణుగోపాల్ చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ టి. రామస్వామి అధ్యక్షులు. శ్రీ వి. వేణుగోపాల్ మైసూరు ఫెడరేషన్ సంస్థకు అధ్యక్షులు.

కళాశాల స్థానంలో శ్రీ వేణుగోపాల్, అదిచంద కృష్ణమ్మ విద్యామంత్రి క్లాపించారు. దీనికి చుట్టుపట్ల 30 మైళ్ళలో కళాశాల లేకపోటు ఇది తీర్చగలదని మంత్రి అన్నారు.

కడప, అక్టోబరు 30

మాస్కో విదేశభాషా ప్రచురణ సంస్థ 'ప్రగతి' ఆహ్వానంపై ఆ సంస్థ తెలుగు శాఖలో పని చేయడానికి సోవియట్ వెళుతున్న సుప్రసిద్ధ సాహిత్య విమర్శకులు, రచయితలు, జిల్లా కమ్యూనిస్టు ప్రముఖులు అయిన శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి గారికి ఇటీవల ఇక్కడ ఘనమైన వీడ్కోలు యిచ్చారు.

కడపజిల్లా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జరిగిన ఈ సభకు పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పై. ఈశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు తమ తొలి పలుకులలో శ్రీ రామచంద్రారెడ్డి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడుగా, 'సవ్యసాచి' పక్ష పత్రిక సంపాదకునిగావుండి రాజకీయంగా యెంతో సేవచేశారనీ, త్రైమాసిక సాహిత్య పత్రిక 'సంవేదన'కు సంపాదకునిగావుండి సాహిత్య విమర్శకతో రాష్ట్రంలోని సాహితీ వర్గాల ప్రశంసలను పొందారనీ అన్నారు.

శ్రీ ఎ. నరసింహం మాట్లాడుతూ 'సవ్యసాచి' పక్ష పత్రికా సంపాదకుడుగా శ్రీ రెడ్డి ప్రతిభను అభినందించారు.

శ్రీ చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ, రామచంద్రారెడ్డిగారు సాహిత్య వేత్తయేగాక, ట్రేడ్ యూనియనిస్టని, యీ జిల్లాలో ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి గొప్పగా తోడ్పడినారని, ఉద్యమం పెంపొందడానికి వక్కని సలహాలు యెప్పుడూ యిస్తూవుండేవారని చెప్పారు.

శ్రీ టి. సాంబశివారెడ్డి కూడా శ్రీ రామచంద్రారెడ్డి సాహిత్య సేవను అభినందించారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఇ. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ శ్రీ రెడ్డిగారు "సవ్యసాచి" సంపాదకుడుగా తన రాజకీయ వ్యాసాలను చాలా ధీరోదాత్తముగా వెబ్రిసేవారని ఆయన కలం వదలనుచు ప్రత్యర్థుల దద్దరిల్లిపోయేవారని, సాహిత్య మాస పత్రిక "సంవేదన" ద్వారా తెలుగు సాహితీ విమర్శనాలోకంలో సంచలనం కల్గించారని అన్నారు.

వక్తల ప్రసంగాలనంతరం శ్రీరామచంద్రారెడ్డిగారు సమాధానమిస్తూ, నాకై నేను వెళ్ళడానికి యిష్టపడలేదు. మిత్రుల ప్రోత్సాహంవల్ల, స్నేహితుల తరఫున సందర్భంలో అంగీకరించవలసి వచ్చినది. ఈనాడు యువకులు యింతమంది మిత్రులు సమావేశమై నన్ను ప్రోత్సహించి వీడ్కోలు యిచ్చినందులకు గర్విస్తున్నాను" అనిచెప్పారు.

తదుపరి వందన సమర్పణతో సభ ముగిసింది.

విద్యార్థులచే అలహాబాద్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కార్యాలయం ఘాత

అలహాబాద్, అక్టోబరు 31

గరగలిదిలోలాగా అలహాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థులు విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు కార్యాలయాన్ని నేడు ఇలదుతంగా నూరు చేయించి రిజిస్ట్రారును వెళుకడు నంపించారు.

విశ్వవిద్యాలయంలో అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్చుకోవాలని విద్యార్థులలోని ఒక వర్గం డిమాండ్ చేస్తున్నది. వైస్ చాన్సలర్, రిజిస్ట్రారు, తదితర కార్యాలయాధికారులు ఆందోళనలో విద్యార్థులు చాలా రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు.

36 రోజుల తర్వాత నేడు విశ్వవిద్యాలయానికి వచ్చిన వైస్‌చాన్సలర్‌ను విద్యార్థులు ఘెరావ్ చేశారు.

బెంగాల్‌కుకూడా కేరళ గతి తప్పదట!

మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ బెదరింపులు, శాపనార్థాలు

కలకత్తా, అక్టోబరు 31

పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టుపార్టీని నిందించి, ఏకాకిని చేసే ప్రస్తుత పద్ధతికి, విధానాలకు ఐక్యసంఘటన భాగస్వామ్యపార్టీలు స్వస్తి చెప్పని పక్షంలో పశ్చిమ బెంగాల్‌కు కూడ త్వరలోనే కేరళ గతి పడుతుందని మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ నేడిక్కడ ఆమోదించిన రాజకీయ తీర్మానంలో బెదిరించింది.

రెండు రాష్ట్రాలలో ఇటీవల జరిగిన పరిణామాల మధ్య పోలికలను చెబుతూ కేరళలో తమ ప్రభుత్వాన్ని పడగొట్టిన కొన్ని భాగస్వామ్య పార్టీలు, అదే పథకాలు, అదే స్వార్థపరశక్తులు బెంగాల్‌లో కూడ ఆడుతాయని ఆ తీర్మానంలో అక్కడివారిని హెచ్చరించారు.

కమ్యూనిస్టుపార్టీ, ఆర్. యస్. పి.; బంగ్లాకాంగ్రెసులను అనుసరిస్తూ నిందిస్తూన్న 6 పేజీల పథకంలో రూపొందిన రాజకీయ తీర్మానాన్ని మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నేడు ఆమోదం నిమిత్తం విలేకరులకు విడుదల చేశారు.

కేరళలో ఎన్నాళ్ళు చేయదోచున్న నాలుగు పార్టీల సంక్షిప్తవర్గం కాంగ్రెసు రోడ్డుపక్క లేకపోతే ప్రజలకనని ఆ తీర్మానంలో అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని మార్క్సిస్టేతర ప్రభుత్వంగా మార్చారని ఆరోపించారు.

కమ్యూనిస్టుపార్టీ, ఇతర పార్టీలు తెలిసినట్లుగా ప్రభుత్వం కూలిపోవడానికి మార్క్సిస్టుపార్టీ యేవిధంగాను దాన్ని కూలిపోయేలా చేయగలదని ఆత్మ సమర్పణ చేసుకొన్నారు.

అల్లర్లకు పథకం

భవిష్యత్తు కార్యాచరణను గురించి తెలుపుతూ రానున్న కొంటి వారాలలో వచ్చే ఘటనలకు సిద్ధం కావలసిందిగా పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

బంగ్లా కాంగ్రెసుపై దుమారం

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు భగ్నమయ్యాయని బంగ్లా కాంగ్రెసు తీర్మానం ఆధారం చేసుకొని ఉన్నదని బంగ్లాకాంగ్రెసుపై మార్క్సిస్టుపార్టీ తన తీర్మానంలో దుమారాన్ని ప్రారంభించింది.

కేరళలో శ్రీ నంబూద్రిపాద్ మంత్రివర్గం పతనమైందనే అక్కసును వెళ్ళగక్కుతూ కేరళలో లాంటి ప్రమాదమే పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వానికికూడ ఉన్నదని, అందువల్ల దాని ఏమరుపాటుగా ఉండకూడదని ఆ తీర్మానంలో చెప్పారు.

బెంగాల్ ప్రభుత్వానికి ప్రమాదం లేదు

శ్రీ అజయ్ ముఖర్జీ ఆశాభావం

కలకత్తా, అక్టోబరు 31

కేరళకు సంభవించిన పరిస్థితి పశ్చిమ బెంగాల్‌కు సంభవించదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నిన్న ఇక్కడి తమ విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.

రెండు రాష్ట్రాలలో పరిస్థితి వేరు వేరుగా వుందని, కేరళలో ముఖ్యమంత్రి మినహా మిగతా మంత్రులను, అవినీతి ఆరోపణలు వచ్చే, పశ్చిమ బెంగాల్‌లో ఇంతవరకూ ఏ మంత్రిపైనా అవినీతి ఆరోపణలు రాలేదన్నారు.

పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన పార్టీల మధ్య స్నేహ సంబంధాలు అభివృద్ధి చెందగలవని, ఐక్య సంఘటన సమావేశంలో అంగీకారంకుదిరిన ఏడు అంశాల కార్యక్రమం దృష్ట్యా భాగస్వామ్య పార్టీలలో సంక్షుణ్ణత నివారించబడగలదనే ఆశాభావాన్ని శ్రీ ముఖర్జీ వ్యక్తపరచారు.

కేరళ సమస్యలిచ్చిన దిశలో పశ్చిమ బెంగాల్ వచ్చిందని అను నమ్ముతున్నానని భాగస్వామ్య పార్టీలలో పైద్రాంతిక రాజకీయ విధానాలవల్ల కేరళ ప్రభుత్వం పడిపోలేదని అన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ

బి. ఇ. పరీక్షఫలితాలు

వాల్తేరు, అక్టోబర్ 31

1969 సెప్టెంబర్‌లో జరిగిన బి. ఇ. పరీక్షలలో ఈ క్రింది సంఖ్యల గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

బి.ఇ.V (ఐ. ఎస్.టి.) పరీక్షలు

సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచి

డిస్టింక్షన్‌లో పాసైనవారు: 1043 మాత్రమే.

పాసైనవారు : 1022 23 28 30 32 34 37 46 47 51 57

సెకండ్ క్లాస్ : 1017 25 25 - 2 41 42 45 48 50 52 53 56 59 62 65 66

థియరీ

ఎడిమినిస్ట్రేషన్ & కాంట్రాక్ట్స్‌లో : 1018 19 20 21 24 27 31 33 35 36 38 39 44 54 58

III స్ట్రెక్చర్సు తీయరీలో: 1018 19 20 24 27 33 35 36 38 39 44 58

సాయిల్ మెకానిక్స్ ఫౌండేషన్ ఇంజనీరింగ్ 1018 19 20 27 31 33 35 33 33 39 44 54 58 61.

III స్ట్రెక్చరల్ ఇంజనీరింగ్ (ఎ) (థియరీ:) 1018 19 20 21 24 27 31 33 35 36 38 39 44 54 58.

III స్ట్రెక్చరల్ ఇంజనీరింగ్ (బి) (డిజైన్)లో : 1024 33 35

ఇరిగేషన్ II వాటర్ పవర్ : 1018 19 20 24 27 31 33 35 36 38 39 44 54 58.

వాటర్ పవర్ కానిటరీ ఇంజనీరింగ్‌లో : 1018 19 20 21 24 27 31 33 35 36 38 39 44 54 58.

హైవేస్ ఇంజనీరింగ్-II, అరైల్వేస్‌లో: 1018 19 20 24 27 31 33 36 38 44 54 58.

ప్రాక్టికల్

సాయిల్ మెకానిక్స్ : 1018 19 20 21 24 27 31 35 36 38 39 44 54 58

ప్రాజెక్టు డైవాన్సీ : 1018 19 20 21 24 27 31 33 35 33 38 39 44 54 58.

హైవేస్ ఇంజనీరింగ్‌లో : 1018 19 20 21 24 27 31 33 35 36 38 39 44 54 58.

1015 1040 1049

రిజిస్టర్ నంబర్లుగల అభ్యర్థుల పరిశీలన తరువాత ప్రకటించబడును:

బి. ఇ. III/III డిగ్రీ పరీక్షలు (సైన్స్ గ్రాడ్యుయేట్లకు)

సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచి

డిస్టింక్షన్‌లో పాసైనవారు : 1369 77.

పాసైనవారు : 1371 73 74 80 82 84 85 90 97.

సెకండ్ క్లాస్ : 1371 94 96 98 99.

థియరీ

స్ట్రెక్చర్స్-II థియరీలో : 1370 74 75 78 79 81 83 88.

స్ట్రెక్చరల్ ఇంజనీరింగ్ II : 1370 78 79 81 83

హైడ్రాలిక్స్ II : 70 75 78 81 83 83 92 93

ఇరిగేషన్‌లో : 1370 74 75 78 79 81 83 88

వాటర్‌పవర్ కానిటరీ ఇంజనీరింగ్‌లో: 1374 75 78 81 83 88

సర్వేయింగ్ - III లో 1370 74 75 78 88

సాయిల్ మెకానిక్స్ అప్లికేషన్ ఇంజనీరింగ్: 1370 74 75 79 83 88 83 92

ఎలక్ట్రికల్‌లో 1370 74 75 78 79 81 83 88

ప్రాక్టికల్స్

ప్రాజెక్టు అడ్వాన్సీలో 1370 74 75 78 79 81 83 88

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ (లాబ్) : 1370 74 75 78 79 81 83 88.

హైడ్రాలిక్స్ లాబ్‌లో : 1370 74 75 78 79 81 83 88

సర్వేయింగ్‌లో : 1370 74 75 78 79 81 83 88.

1335 1400 : నంబర్ల పరిశీలన తర్వాత ప్రకటించబడును.

1372 నంబరు పరిశీలన అని చేయబడింది.

ఫస్ట్ బి. ఎల్. పరీక్షలు (సప్లిమెంటరీ)

పాసైనవారు : లేరు

సెకండ్ క్లాస్‌లో : 1 5 7

థియరీ II లో : 4 మాత్రమే



త్వరలో అన్ని ముఖ్య కేంద్రాలలో

రిపబ్లిక్ ప్రొడక్షన్స్

పెళ్లిసందడి

అల్లూరి సీతారాము అల్లుడు మోగాసంద్

వాగేశ్వరరావు, అంజలి, బి. సరోజాదేవి, గుమ్మడి, చలం, రమణారెడ్డి, సి.యస్.ఆర్.

ఆంధ్రప్రదేశ్‌కు హక్కుదారులు : యస్ వి ఆర్, కంపెనీ విజయవాడ.

డిస్ట్రిబ్యూటర్సు } ఆంధ్ర - టోరీ పిరింస్ / నైజాం - శారదా పిరింస్

ఇటువంటి జానపద చిత్రం ఇదివరలో రాలేదు.. అంటూ ప్రజలు-పత్రికలు ప్రశంసించిన చిత్రం...

యం.జి.ఆర్ పిక్చర్స్

కొండవీటి సింహం

అక్కాచెల్లెళ్లుగా జయలలిత తండ్రీకొడుకులుగా యమ్.జి.ఆర్ నటించిన ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం... తప్పక చూడండి!

త్రీస్టార్ డిస్ట్రిబ్యూటర్స్ MOVIES

అభ్యుదయ పథంలో

ఆంధ్రప్రదేశ్

★ భారతదేశంలోని రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలో మొదటిది. అలాగే అనేక అభివృద్ధి రంగాలలో కూడా ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా వుంది.

★ కేంద్ర ప్రాతిపదికతో ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే. పంచాయతీరాజ్య వ్యవస్థకు తొలి రూపురేఖలు దిద్దిన ఘనత కూడా ఆంధ్రప్రదేశ్‌దే. దేశం మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ విస్తీర్ణంలో అయిదవది. జనాభాలో నాల్గవది.

★ కృష్ణా, గోదావరి జీవనది జలాలూ, అపారమైన ఖనిజ సంపదా కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి పదమూడేండ్లు అయింది.

★ ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రం. భవిష్యత్తుమీద ప్రగాఢమైన విశ్వాసంతో పరిశ్రమల రంగంలో కూడా ఆంధ్రప్రదేశ్ ముందంజ వేస్తున్నది. హైద్రాబాదు నగరమూ, పరిసర ప్రాంతాలూ, విశాఖపట్నం, రామగుండం, కొత్తగూడెం ప్రాంతాలలోని పారిశ్రామిక వాతావరణం కొత్త కొత్త పరిశ్రమలను ఆకర్షణీయంగా అభివృద్ధి చెందుతున్నది.

★ విదేశీయులపరిపాలనలో తెలుగుప్రజలైక్యత విచ్ఛిన్నమైంది. ఒకే భాష, ఒకే లక్ష్యం, ఒకే భవితవ్యం - అనే ఆదర్శాలు నాలుగుకోట్ల తెలుగు ప్రజలు విస్తృత ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో ఐక్యంగా ఉండడం శ్రేయస్కరమని ఉద్బోధిస్తున్నాయి.

★ రాష్ట్రంలో లభించే వనరులను ఎక్కువగా వినియోగించుకోడానికీ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలు వారి ప్రయోజనాలను సమర్థవంతంగా సాధించడానికీ..... మనస్సుయ పూర్వకమైన అభివృద్ధి సాధించడానికీ.....

అన్ని ప్రాంతాలు ఐక్యంగా ఉండడం అవసరం

విశాలాంధ్ర విద్యాన సమితి తరుపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ - టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : వేమూరపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర అన్నపింటర్స్, విజయవాడ.